కావలెను
[illegible]లో హార్డ్ పదవికి ఖాళీగలదు. కావలసిన యోగ్యతలు రిటైరయిన ప్రిన్సిపాల్ హెడ్‌మాస్టర్ లేక లెక్చరర్ వైట్యులై వుండవలెను.
వేతనము: వ్యక్తికి సంబంధించిన యోగ్యతల ప్రకారం వేతనము రు. 150/- నుండి 200/- వరకు యివ్వబడును. కె. వీరేశలింగం టుకాలో బజార్, నిజాంప్రాబాద్ - (ఆం. ప్ర) కు దరఖాస్తులు పంపవలెను.

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

గొప్ప వేలం అమ్మకం
నిజాంషాహి రోడ్, ఫానిజంగ్ నందులో
నెం: 5-8-984 గల స్థలం విస్తీర్ణం 1400 చ. గ. ములలో అధునాతన సౌకర్యములతోగల పెద్ద భవనం ప్రస్తుతం ఎక్సెల్సియర్ హైస్కూల్ కిరాయకుగల దానిని రెండు భాగములలో 2-12-1962 ఆదివారం ఉ॥ 10.0 గం. వేలంలో అమ్మబడును.
లక్కీ ప్రాపర్టీ ఆక్షనీర్
ఫలక్‌నామా బజార్, హైద్రాబాద్ (ఆం-ప్ర)

సంపుటి 15 • సంచిక 306 • హైద్రాబాద్ 28-11-62 బుధవారం • 6 పేజీలు 7 నయా పైసలు

భారత సైనికుల శక్తిసామర్థ్యాలు జగద్విదితాలు

ప్రజాస్వామిక విలువల కోసం భారతదేశ పోరాటం

దేశసేవకు సర్వస్వాన్ని అంకితం చేయాలని కాశ్మీర్ ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, నవం 27

"మనం ఈవాడు ఎదుర్కొనవలసింది భారతదేశం సమ్మగతకు ఏర్పడిన ముప్పును మాత్రమే కాదు; మన స్వాతంత్ర్యం, మన ప్రజాస్వామిక విలువలు, మన జీవన విధానమే దయాదాక్షిణ్యాలు, ధర్మాధర్మ విచక్షణలేని శత్రువు దాడికి గురిఅయినాయి. అంతేకాదు మనము మొదటి నుంచీ అనుసరిస్తూవచ్చిన అంతర్జాతీయశాంతి అంతర్జాతీయ పురోగమన విధానమే ఈవాడు ప్రమాదానికి గురిఅయింది" అని జమ్మూ-కాశ్మీర్ ప్రధానమంత్రి శ్రీ గులామ్ మహమ్మద్ ప్రకటించారు. నిన్న ఆకాశవాణి ఢిల్లీ కేంద్రము నుంచి ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఆయన తమ ప్రసంగములో ఇంకా ఇలా అన్నారు:- ఈ సవాలును ఎదుర్కొనడానికి మనమందరము సర్వశక్తులా కృషిచేయవలసి ఉంటుంది. దేశముంతటా ప్రజలలో అద్భుతమైన చైతన్యముకలిగింది. పాత విచారాలు కలతలు మరిచిపోయి ప్రజలు ఒక కొత్త జాతీయ చైతన్యములో నిలబడ్డారు. ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి జాతి అంతా దృఢనిశ్చయముతో పడుముల బిగించింది.

ప్రధాన మంత్రి శ్రీజవహర్ లాల్ నెహ్రూ అన్నట్లు, ఏదో విధి చేయడమువల్ల మనము ఈవాడు ఈఅగ్ని పరీక్షకు గురిఅయినాము. అల్పవిషయాలమంచి దృష్టిని మళ్లించి మనను కాశఖతిక్కి ముందుముందు మహాకార్యసాధనకు మనలను సమాయత్తము చేయడములోనమే ఈ పరీక్షకు తట్టస్థించినట్లు అనిపిస్తోంది.

సైనికుల సాహసం

మన సైనిక సైనిక దళాలకు చెందిన నిబ్బంది శత్రువును ఎదుర్కొనడములో నిదువమానమైన ధైర్య సాహసాలు ప్రకటించారు. అన్నిరంగాలలో మనలో ప్రతి ఒక్కరూ తను విధిని సమర్థముగా నిర్వర్తిస్తూ సర్వవిధాలా ఈ వీరులను అనుసరిస్తూ వలసి వుంది. మన ప్రభుత్వానికి మన వాయకునికి బ్రహ్మాండమైన అండగా మనము నిలవాలి.

ప్రణాళికలో పెట్టుకొన్న లక్ష్యాలను త్వరగా మితవ్యయంతో సాధించడానికి మనం ఇతోధికముగా కృషి చేయాలి.

అతకంటె ముఖ్యమైన విషయం- అంతశ్శత్రువు ఆటకట్టించాలి. ప్రస్తుత పరిస్థితిని అదుపుగా తీసుకొని ధరలు పెంచేవారిని, వరుకును అమితముగా నిల్వచేసేవారిని జాతీయ విధానాలను దుష్టబుద్ధితో విమర్శిస్తూ ప్రజల సంకల్పాలాన్ని దుర్బలపరిచేవారిని మనం ఒక కంటితో కనిపెట్టాలి. దేశములో ఎక్కడా వారికి ఏ విధమైన ఆశ్రయం లభించదని స్పష్టంచేయాలి.

సరిహద్దు ప్రాంతాలలో ప్రజలు

ప్రస్తుత పరిస్థితిలో సరిహద్దు ప్రాంతాల ప్రజలు కొన్ని ప్రత్యేక బాధ్యతలను నిర్వర్తించవలసి వుంది. జాతీయ రక్షణకృషిని తోడపాగించే నిమిత్తము అవసరతకాగరూకతతోమనం ముఖ్యముగా మన వనరులన్నీ సమీకరించవలసి వుంటుంది.

కశ్మీర్-కాశ్మీరుకుసంబంధించినంత వరకూ మన అంగబలం సర్వసంపదా భారతజాతికి అంకితం చేశాం. శత్రువుతో పోరాడుతూ రణరంగములో అమరులు కోల్పోయిన మన వీరులకు తోడ్పడుతున్నాము. వారివీరమరణము నిష్ఫలంకాలేదని హామీ ఇస్తున్నాము. మన అత్యం స్థైర్యమయిందన్న దృఢ విశ్వాసంతో మాతృదేశ సేవకు మన సర్వస్వాన్ని అంకితము చేద్దాం. విజయం మనకు చేకూరితీరుతుంది.

భారతదేశానికి ఆయుధ సహాయం విధ్యుక్త ధర్మం

కెనడా విదేశీయాంగ మంత్రి ప్రకటన

టొరంటో, నవంబర్ 27

భారతదేశానికి ఆయుధ సహాయం అందజేస్తూ చైనాకు గొడుగు నమ్ముటవల్ల కెనడా విధానంలో మార్పేమీ వుండదని, శాంతి సమయ వర్తులుమనవీ లైన తోట అమ్మాలనునది కెనడా విధానమని, నిజానికి రెండు దేశాల మధ్య యుద్ధ ప్రకటన జరుగనేలేదని కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి పాలాన్ డ్రీస్ అన్నాడు.

టొరంటో విశ్వవిద్యాలయ విద్యార్థుల సమావేశంలో మాట్లాడుచు భారతదేశానికి ఆయుధ సహాయ మిచ్చుట కామన్వెల్తు దేశమైన తమ దేశం విధ్యుక్త ధర్మమని చెప్పారు.

చైనాసమాధానం అందినదని ధృవీకరణ

న్యూఢిల్లీ, నవం 27

చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలలోని వివిధ అంశాలపై భారతప్రభుత్వము కోరిన స్పష్టీకరణ చైనా ప్రభుత్వం నుండి అందినటుల విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి తెలిపారు.

నిన్న అందిన యీ సమాధానము ప్రభుత్వపరిశీలనలో ఉన్నది. భారత ప్రభుత్వము పెకింగ్‌కు ఎప్పుడు సమాధానమిచ్చేది యింకా తెలియరాలేదు. వేఫాఁఢక్‌ల పరిస్థితిలో మార్పులేదు. నేఫా అగ్ర ప్రాంతాల నుండి యింకా పలువురు భారతసైనికులుతమప్రధాన కార్యాలయానికి చేరుతున్నారు.

చైనా దురాక్రమణకు గోవా ప్రజల నిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 27

భారత దేశముపై చైనా దురాక్రమణ జరిపినందుకు తమ తీవ్రవిరసనను తెలియజేస్తూ గోవాలో పర్దేశ్ పురపాలక సంఘము ఏకగ్రీవముగా ఒక తీర్మానము చేసింది.

ఆ దురాక్రమణను ప్రతిఘటించేందుకు ప్రభుత్వము తీసుకున్న చర్యలను అలవరుస్తూ, భారత భాగ్య విధాత అయిన శ్రీ నెహ్రూతో తమకు అపరిమితమయిన విశ్వాసముందని పురపాలక సమాజసభ్యులు ఆ తీర్మానములో పేర్కొన్నారు.

పార్మోనా గ్రామ ముఖ్యులు శ్రీ విసెంటె సంతానా చైగా సా. గోవా లెఫ్‌టినెంట్ గవర్నర్‌కు ఒక లేఖవ్రాస్తూ, భారత భూభాగముపై చైనా జరిపిన దురాక్రమణను ఖండించారు.

గెంటివేత తథ్యం

నేఫా ప్రాంతంలో పర్యటించి వచ్చిన యు. ఎస్. సైనిక ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, నవం 27

"భారత సైనికులకు చైనీయులతో పోరాడే శక్తి స్తోమతలు ధైర్యం పట్టుదల ఉన్నది. నేఫాలోని సేలా ప్రాంతములో భారత సైనికులు చైనీయులపై గట్టిదెబ్బతీశారు. భారత సైనికుల శక్తి సామర్థ్యాల నేను గ్రహించాను" అని భారత దేశానికివచ్చిన యు. ఎస్. ప్రతినిధి వర్గంలోని సీనియర్ సైనిక సభ్యుడు జనరల్ పాల్ డి ఆదమ్స్ తెలిపారు.

నేఫాలో భారత సైన్యాన్ని చూచి వచ్చిన తర్వాత జనరల్ పాల్ డి ఆదమ్స్ ఒక విశ్లేషణలో ప్రపంచ వ్యాప్తముగా పెక్కు ప్రదేశాలలో భారత సైనికులు సమర్థముగాపోరాడి ప్రఖ్యాతి వహించారని భారత సైనిక శక్తి ఎట్టిదో తాము ఎరుగుదుమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలోవారు చైనా దాడి ప్రారంభిస్తుందని ఊహించలేదు అకస్మాత్తుగా చైనా జరిపిన దాడి వారిని తొలిదశలో అచేతనులుగా చేసింది. ప్రపంచ చరిత్రలో ఇట్టిసంఘటనలు మనకు ఎన్నో కాన్పిస్తాయి అని అన్నాడు. తొలిదశలో ఏపైన్యమైనా బాగా అయిత్తమై వచ్చిన దురాక్రమణ దారుని ఎదుర్కొనటడములో ఇబ్బందులు ఎదుర్కొనడము సహజము అని పేర్కొన్నారు. నేలా పోరాటములో పాల్గొనివచ్చిన భారత సైనికులు తాము కలుసుకున్నటుల తెలుపుతూ వారు తమ ఆయుధాలను వెంటతెచ్చుకున్నారనితీర్చివారు యుద్ధరంగములో సైనీయుల ఎదుర్కొన సర్వసన్నద్ధముగా ఉన్నారని తమకు దృఢమైన నమ్మకము ఏర్పడినదని ఆదమ్స్ ప్రకటించారు.

ప్రపంచపు కప్పును పోలిన ఉన్నత పర్వత ప్రాంతాలలో వేల మైళ్ళ పొడవుగల సరిహద్దు పొడవునా జరిగే పోరాటములోగల సాధక బాధ కాలాలను ఎదుర్కొనగలమని చెప్పారు.

చైనా దురాక్రమణపట్ల స్పెయిన్ విచారం

న్యూఢిల్లీ, నవం 27

చైనా భారత్‌పై జరిపిన దురాక్రమణపట్ల తమవిచారముతెలుపుచూ భారత ప్రభుత్వానికి స్పెయిన్ ప్రభుత్వమువంపిన ఒక సందేశములో యిలాఉన్నది.

"ప్రస్తుతము భారతదేశము ఎదుర్కొంటున్న తీవ్రపరిస్థితిని, తీవ్రపరిణామాలను స్పెయిన్ ప్రభుత్వముగమనిస్తున్నది. యుద్ధపెడి నేపథ్య ప్రదేశములోని సిద్ధాంతాలకొరకు తీవ్రకృషి చేస్తున్న స్పెయిన్ ప్రభుత్వము శాంతి, అంతర్జాతీయ భద్రత- యీ రెండూ విడదీయరాని విషయాలని, ఏ విధముగా అయినాసరే వీటిని సంరక్షించవలసిందేనని భావిస్తున్నది. యిటువంటి దురాక్రమణ జరిగిన సమయములో భారతప్రజలమనోభావాలను స్పెయిన్ ప్రజలు అర్థము చేసుకోగలరు.

మిత్రత్వ సంబంధాలు శాశ్వతం కావు

పాక్ పరిక్రమల మంత్రి భుట్టో ప్రకటన

రావల్పిండి, నవం 27

కొత్త మిత్రులు సంపాదించడంలోను పాత మిత్రులు వదలుకోవడంలోను పాకిస్తాన్ జాగ్రత్తగా వ్యవహరించాలని చీలిలోఉన్న ఒకటి రెట్టుపై ఉన్న రెండు పక్షములతో సమానమని నేడు పాక్ జాతీయ శాసనసభలో పరిశ్రమల మంత్రి జుల్ ఫికార్ భుట్టో తెలిపారు.

విదేశ వ్యవహారాలపై జరిగిన చర్చలో జోక్యం కల్గించుకొంటూ వీరు స్నేహితులలోవిశ్వాసం పెంపొందించడానికి దీర్ఘకాలం పట్టిందని కాని అంతర్జాతీయ వ్యవహారాలలో మిత్రత్వం శాశ్వతం కాదని భుట్టో అన్నారు అమెరికా పాకిస్తాన్‌ను కొంతవరకున్నదని అనేవారు సోవియట్ యూనియన్ క్యూబాను ఏమి చేసిందో గ్రహించాలని ఈతకు కోరాడు.

ప్రపంచంలో మూడు వాగ్బుదేశాలకే పూర్తి స్వాతంత్ర్యం ఉన్నదని అనా వీని స్వాతంత్ర్యంలో కొంత భాగాన్ని ఐక్యరాజ్య సమితి లాగుకున్నదని. పాకిస్తాన్ సైనిక సంధుల్లో చేరిందంటే దానికి ఆ విధంగా చేరే హక్కులేక స్వాతంత్ర్యం ఉండటంవల్లనేనని ఆర్థికంగా ఒకరిపై ఆధారపడినంత మాత్రాన రాజకీయ స్వాతంత్ర్యాన్ని కోల్పోతామని తలవడం భ్రమ అని ఈతను చెప్పాడు.

భుట్టో పాకిస్తాన్ ఇన్నాళ్ళ నుండి ఇతరదేశాల ఒత్తిడిపై సమితిలో చైనా సభ్యత్వాన్ని వ్యతిరేకిస్తూ వచ్చిన గత 2, 3 సంవత్సరాలనుండి చైనా సభ్యత్వాన్ని బలపరుస్తున్నదని యిది పాకిస్తాన్ స్వతంత్ర విదేశీయ విధానానికి చిహ్నమని తెలిపాడు. గౌరవము సమానత్వ ప్రాతిపదికపై సోవియట్ యూనియన్‌తో పాకిస్తాన్ స్నేహాన్ని అభినందిస్తున్నదన్నాడు ఈతడు.

చైనాపొరుగుదేశాలు కళ్లు తెరవాలి

నేపాల్ మాజీ ప్రధాని డా॥ సింగ్ హెచ్చరిక

ఖట్మాండు, నవం 27

"భారతదేశంపై చైనా జరిపిన దండయాత్రవల్లనైనా చైనా పొరుగు రాజ్యాలుగా ఉన్న ఆగ్నేయాశియా రాజ్యాలు కళ్ళు తెరవాలి" అని నేపాల్ మాజీ ప్రధాని నిషేధింపబడిన నేపాల్ డెమోక్రటిక్ పార్టీ నాయకుడు డా॥ కె. ఐ. సింగ్ నిన్న హెచ్చరించాడు.

నిన్న నాతడు విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ చైనా పొరుగున ఉన్న ఆగ్నేయాశియా రాజ్యాలన్నీ తమ విభేదాలను మరిచిపోయి పరస్పర సౌభ్రాతృత్వం విశ్వాసాల ప్రాతిపదికపై ఐక్యంగా ఉండాలని కోరాడు.

భారతదేశంపై అక్టోబరు 20వ తారీఖు దండయాత్ర ప్రారంభించినది తైవానేనని డా॥ కె. ఐ. సింగ్ తన అభిప్రాయం తెలిపాడు. ఈ దండయాత్ర ఇలా సంభవిస్తుందని ఇండియా అనుకోనేలేదు ఇండియా సిద్ధంగా లేనందువల్లనే చైనా అంత త్వరగా భారత భూభాగాన్ని ఆక్రమించుకొంటూ కొండకు పోగలిగింది. 150 మైళ్ళదాకా చైనా సేనలు భారత భూభాగంలో ఒక్కసారి లోపలివరకే పాగిపోయాయంటే చైనా ఎంత భారీ దెబ్బలు కాచుకొని దండయాత్రకు ఉద్యమించిందో అర్థమౌతుందని డా॥ సింగ్ అన్నాడు.

ఇండియా-నేపాల్‌ల మధ్యగల పాతిన స్నేహ సంబంధాలనెవరూ నాశనం చేయకూడదని కూడా డా॥ సింగ్ పేర్కొన్నాడు. ఇదివరలో ఉభయదేశాలూ పరస్పరం పట్టకరంగా వ్యవహరించాయి. ఇందువల్ల ఉభయ దేశాల సంబంధాలు దెబ్బతినలేదు.

నేపాల్ ప్రజలు యీ విపత్కర పరిస్థితిలో ఇండియాపట్లనే సానుభూతి కలిగి ఉన్నారని నమ్ముతున్నామ అని డా॥ కె. ఐ. సింగ్ తెలిపాడు.

ఇండియా-నేపాల్ సంబంధాలు సుదృఢమయ్యేట్లు ఉభయ ప్రభుత్వాలూ తగు చర్యలు గైకొనాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

డా॥ కె. ఐ. సింగ్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ చైనా ఆక్రమణకు పూర్వం నుండి కూడా మక్‌మాహన్ రేఖ సరిహద్దు రేఖగా ఉంటున్నదేనని స్పష్టపరిశారాడు.

చార్‌మీనార్‌నుండి దూకి ఆత్మహత్య

హైద్రాబాదు, నవం 27

ఒక స్థానిక బనాయార్ధపాఠశాల పదోతరగతిలోగల వి. చంద్రశేఖర్ అను విద్యార్థి నేడు ఉదయము చార్‌మీనార్ నుండిదూకి దుర్మరణము పాలయినాడు. ఈతను ఆత్మహత్య చేసుకున్నాడని తలచబడుతున్నది.

చంద్రశేఖర్ నల్లకుంట నివాసి. నల్లగొండలోనిదేవరకొండతాలూకా ఈతనిది. పోలీసులు ఈకేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైద్రాబాద్, నవం 27

ఆర్థిక, సహకారశాఖామంత్రి శ్రీ రామబ్రహ్మానందరెడ్డి నేడు రాత్రి గుంటూరు బయలుదేరి 30వ తేదిన తెనాలికి వెళ్ళి అదేరోజున హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ద్విగుణీకృతమైన ఆసియా దేశాల పారిశ్రామికాభివృద్ధి

మిగతా దేశాలకన్న జపాన్ పైచేయి

న్యూయార్క్, నవం 27

ఆసియా దేశాలలో జరిగే పారిశ్రామికాభివృద్ధిలో జపాన్ అగ్రగామిగా ఉన్నదని సమితి గణాంక నిపుణులు సూచిస్తున్నారు.

గత ఆరు సంవత్సరాలలో ఆసియా దేశాలలో పారిశ్రామిక మరియు ఖనిజఉత్పత్తులు రెట్టింపుకన్నా అధికమయినవి. 1958 నుండి యీ ప్రగతి తూర్పు ఐరోపాదేశాలకన్నా మిన్నగా ఉన్నది. సమితి గణాంకశాఖ నిపుణుల యీనివేదికలో కమ్యూనిస్టు చైనా చేర్చబడలేదు. మలయా హాంగ్ కాంగ్. ఇండియా, ఇండోనీషియా, ఇరాన్. జపాన్, కొరియా రిపబ్లిక్. పాకిస్తాన్ ఫిలిప్పైన్స్, సారవాక్, ఫార్మోసా, థాయిలాండ్. వియత్నామ్ రిపబ్లిక్ దేశాల పారిశ్రామిక ప్రగతి సమీక్షింప బడింది

1958 ఉత్పత్తి వివరాలు ప్రాతిపదికగా పారిశ్రామిక మరియు ఖనిజఉత్పత్తులు 1962 తర్ధభాగంవరకు దాదాపు రెండింతలయినవి.

మౌలికమయిన లోహాలు, లోహాల ఉత్పత్తులు ఈదేశాలలో భారీగా పెరిగాయి. యీప్రాంతపు గత పద్నాలుగు సంవత్సరాల పారిశ్రామిక ప్రగతిని సమీక్షించుకుంటే పరిశ్రమలుఉత్పత్తి పెరిగినా యిది ప్రపంచ పారిశ్రామిక ఉత్పత్తిలో 4.8 శాతం మాత్రమేనని. కాగితం. రసాయనిక పదార్థాలు, పెట్రోలియం కొన్నిగ్. లోహేతర ఖనిజములఉత్పత్తులు 1958-32లో భారీగా పెరిగినవి

ఆస్ట్రేలియా మన దేశానికందజేసిన ఆయుధాల సంఖ్య

ప్రజా ప్రతినిధుల సభలో తెలుపుటకు నిరాకరణ

కాన్బెర్రా, నవంబర్ 27

భారతదేశానికి ఆస్ట్రేలియా అందజేస్తున్న ఆటోమాటిక్ ఆయుధాల సంఖ్య ఎంతో తెలియజేయుటకు ఆస్ట్రేలియాప్రభుత్వ మంత్రి బ్రిల్లెవ్ ఫ్రీహోల్ నిరాకరించారు.

నేడు ప్రజా ప్రతినిధుల సభలో సంఖ్యను తెలియజేయమని కోరగా యుద్ధానికై ఆయుధాల సరఫరా జరిగినందున తెలుపుటకు నిరాకరిస్తున్నానన్నారు.

ఆస్పత్రి పై అంతస్తునుండి పడి మృతి

హైద్రాబాద్, నవంబర్ 27

ఉస్మానియా ఆస్పత్రిలోని వార్డు బాయి అబ్దుల్ బిన్ సలీం గత రాత్రి ఆస్పత్రిమూడవ అంతస్తునుండి క్రింద పడి చనిపోయారు.

భారత పునర్‌నిర్మాణ కృషి విజయం తథ్యం

పశ్చిమ జర్మనీ అధ్యక్షుని విశ్వాసం

న్యూఢిల్లీ, నవం 27

భారతదేశంపై చైనా జరిపిన ఆటవిక దురాక్రమణలో జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ప్రజల సహాయ సానుభూతులు పూర్తిగా భారతప్రజ పక్షాన కలవని ఈ దురాక్రమణ వార్త జర్మన్ ప్రజలకు అదురుపాటును కలిగించి దని పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ లూబ్కే ప్రకటించారు.

నేటిసాయంత్రము ఢిల్లీ జర్మన్ రేడియో జరిపిన పాత్రికేయుల సభలో పాల్గొంటూ డాక్టర్ లూబ్కే తాము భారతదేశాన్ని సందర్శించ గల్గినందుకు చాలా సంతోషపడుతున్నామని మరే భారతదేశము మన్నుకు స్వీయకృషితో నిమగ్నమై మహాప్రయత్నం ఎదుర్కొంటున్నందుకు విచారము గూడా కల్గుతున్నదన్నారు.

శాంతిశాసుకులైన భారతప్రజలపై చైనా జరిపిన క్రూరమయిన దాడికి జర్మన్ ప్రజలు బాధపడినారని పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు తెలిపారు.

భారతదేశ ఆర్థిక ప్రగతిని ప్రస్తావిస్తూ స్వాతంత్ర్యము పొంది నప్పటి నుండి యీదేశము సాధించినఅభివృద్ధి తమకు విస్మయకరంగా ఉన్నదన్నారు వీరు. భారతదేశచరిత్రలో కొత్తఅధ్యాయము ప్రారంభమయినదని చెప్పారు. ఈ పునర్‌నిర్మాణకృషి అన్ని ఇబ్బందులు అధిగమించి విజయవంతం కాగలదని తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగం

చైనా జరిపినదాడి భారతదేశం కమలదిప్పిందని ఇక ఎవరివలలో పడబోదని ప్రధాని నెహ్రూ తెలిపారు. పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ లూబ్కే పాల్గొన్న సభలో ప్రసంగిస్తూ చైనాతోపోరాటం ఇప్పట్లో ముగిసేది కాదని ప్రజలకు పౌర్వరితత్వం అవసరమని తెలిపారు.

కొన్ని రోజులు వారాలు నెలలు కాదు సంవత్సరాల తరబడి ఈ పోరాటం కొనసాగవచ్చును. అందువల్ల చైనికంగా మానసికంగా మనం తయారుకావాలి అని ప్రధాని వివరించారు. దురాక్రమణదారు ఎదుట మనదేశము తలవంచదని ప్రతి ఒకరు గ్రహించాలని ఈ చైనా దురాక్రమణ ఎట్టి పరిస్థితులలోనైనా ఒడ్డి భారతప్రజలు ఎదుర్కొనగలరని ప్రధాని ప్రకటించారు బహుశః పోరాటంలో కొత్త పద్ధతుల నేర్చుకోగలం అంతేగాని చైనాకు తలఒగ్గేది లేదన్నారు.

సరిహద్దు వివాదం:-

చైనా వాదనలలోని అసత్యాలు

విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, నవంబర్ 27

విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు యీవేళ యీక్రింది ప్రకటన చేశారు: నవంబర్ 21, 1962 నాటి చైనా ప్రభుత్వ ప్రకటనలో, ఇండియాపై చైనా ఇటీవల జరిపిన భారీ ఎత్తుదండయాత్రల పూర్వాపరాలను వివరిస్తూ చెప్పిందంతా పూర్తిగా వాస్తవానికి విరుద్ధం.

చైనా-ఇండియాసమస్యను శాంతియుతంగా పరిష్కారము కాకుండా భారత ప్రభుత్వము అడ్డుపడుతూ వచ్చిందనడము పూర్తిగా అసత్యము. 1957లో భారతీయ భూభాగములోకి చొరవడి అతరువాత రెండేళ్ళకు ఇండియాలోని సువిశాల ప్రాంతాలనేకం తమకు చెందినవేనంటూ వాదము లేవదీయడముపల్లనే యీ సమస్య ఉత్పన్నమైనదే గానీ అంతకు పూర్వము సరిహద్దు వివాదము లేనేలేదు. భారతదేశపుఉత్తరసరిహద్దు ఉభయపక్షాల చేతనూ ఖచ్చితముగా గుర్తించబడి ఉంది. ఈసరిహద్దు ప్రాంతము మొదటినుంచీ ప్రశాంతముగానే ఉంటూ వచ్చినది.

గడచిన అయిదేళ్ళుగా చైనా సైన్యాలు లడాఖ్ రంగములో దురాక్రమణ నిమిత్తము దాడులుజరుపుతూ చిరకాలముగాఉంటున్న యథాస్థితిని బలప్రయోగముతో తామై మార్పు చేస్తూవచ్చాయి. 1957-58 లో చైనా సైన్యాలు అక్సయ్‌చిన్‌లో ప్రత్యక్షమై అక్కడ ఒక రోడ్డును కాగుచేయడము మొదలుపెట్టారు. 1958 సెప్టెంబరులో చైనా "సరిహద్దు సంరక్షక దళాలు" యీ ప్రాంతములో ఒక భారతీయ గస్తీదళాన్ని నిర్బంధించాయి. 1959 ప్రారంభముదాటికి చైనా సైన్యాలు మరికొంత దూరము పడమరగా కదిలి వచ్చి కాంగ్‌చెన్ మో నదీ లోయలో కోంగ్‌కా కనుమవరకూ చొచ్చుకు వచ్చాయి 1959 అక్టోబర్‌లో చైనా "సరిహద్దు సంరక్షక దళాలు" అక్కడ ఒక భారతీయ గస్తీ దళానికి కారపల్లి 9 మంది హతమార్చి గస్తీ దళములో మిగతావారిని బందీలుగా పట్టుకున్నారు.

ఈ సంఘర్షణలను గురించి ఉభయ దేశాల ప్రధానుల మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలలోను 1959 సెప్టెంబరు 8వ తేదీన చైనా ప్రధాన మంత్రి భారతభూభాగంలోని 50,000 చదరపు మైళ్ళ ప్రాంతం తమకు చెందినదేనంటూ చెప్పారు. ఈ సంగతులు 1962 జూలైలో సెప్టెంబరులో 33 కొత్త చెంచాలను వెనకకొల్పారు.

(వివరణ పేజీ చూడుడు.)

పొదుపుచేసి ఓపినంతవరకు
[illegible] చండ రక్షణనిధికొరకు

సెకండ్ లెఫ్టినెంట్ గోస్వామి

ఢిల్లీ సైనికాసుపత్రిలో చికిత్స

న్యూఢిల్లీ, నవం 27

సుమత్ ప్రాంతంలో ఒకప్పుడు భారతదేశమందు సైనికాధికారి రాజీనామా చేసినప్పుడు తీవ్రంగా గాయపడి తప్పిపోయాడని కుమ్ము మన సైన్యాధికారి సెకండ్ లెఫ్టినెంటు గోస్వామి ఇప్పుడు మరణించినట్లుగా తేలింది.

గాయపడి స్పృహ తప్పిపోయిన గోస్వామి తప్పిపోయాడనుకొని మన సైనికులు తమ సంహారించుకున్నారు. కొంత కాలమైనప్పటికి గోస్వామి ఆ గాయాలతోనే ఎటాగో కొంతదూరమునడిచి అస్సాంలో చీకట్లోనే తమ స్థావరం చేరుకున్నాడు. ఆస్పత్రిలోనుండి గోస్వామి హెడ్‌క్వార్టర్‌లో ఘుమత్ విమానాశ్రయానికి తీసుకుని అక్కడి నుండి విమానంలో తీసుకెళ్ళడ్డారు.

తీసుకుండి సెకండ్ లెఫ్టినెంటు గోస్వామిని ఢిల్లీకి తీసుకు వచ్చి సైనికాసుపత్రిలో చికిత్స చేస్తున్నారు

ఉన్ని జవుళి మిల్లులు

విదేశాలకు దిగుమతి

న్యూఢిల్లీ, నవం 27

రక్షణ సామగ్రి తయారీకి అవసరమైన గామ పార్శ్వమైన గరిష్ఠ మేరకు ఉత్పత్తి పెంపొందించేందుకు అవసరమైన విదేశాలకు. సహాయక యంత్ర పరికరాలు విదేశాల నుండి దిగుమతి చేసుకోవాలని ఉన్ని జవుళి మిల్లులకు అనుమతి ఇవ్వబడుతుంది.

తమ అవసరాలు, కాటన్ టెక్స్‌టైల్ (ఆర్థిక, శాసన, రక్షణ శాఖ) విభాగపు అధికారి దేశంలో అభివృద్ధి ఉన్నవి తెలుపుతూ తెమవెంటనే కృత్రిమ పెట్టుబడి కంట్రోలర్‌కు (కన్వర్టిబుల్ కరెన్సీ కంట్రోలర్) తరచుగా పెట్టుకోవలసినవిగా మిల్లులకు కాదన్న. పరిశ్రమల మంత్రిత్వ శాఖ శాఖ తేలింది కోరడమైంది.

కళ్ళలో పెరిగే కొయ్యకండల వ్యాధి

నిరోధక కార్యక్రమంగూర్చి కేంద్ర ఆరోగ్యమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 28

కళ్ళలో పెరిగే కొయ్యకండల వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని పంజాబ్, కాశ్మీర్, బీహార్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, జమ్మూ-కాశ్మీర్, మైసూరు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున అమలు జరపవలసి భారత ప్రభుత్వము నిర్ణయించింది. పంజాబ్, కాశ్మీర్ రాష్ట్రాలలో ఆ వ్యాధి ఎక్కువగా ఉన్నందున ముందు ఆ రాష్ట్రాలలోనూ తర్వాత ఉత్తర ప్రదేశ్‌లో ఉపద్రవము అమలుకు ప్రాధాన్యం ఇస్తూనే కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి సుశీలా నయ్యర్ కేరళ్ళ ప్రాంతమైన ప్రవర్తన ఆరోగ్య శాఖ శాఖలకు అంతర్ ప్రాంతీయ సహకారాన్ని ప్రకటించాలని తెల్పినట్లు తెలిపారు.

అన్ని రాష్ట్రాలలోనూ ఇదివరకు సమూలా పరిశీలన పథకముగా గ్రామ ప్రాంతాలలో నిర్మిస్తున్న 886 మిలియనుల ప్రజలలో మూడవ వంతుకు పైగా ఆ వ్యాధిగ్రస్తులవుతారని తేలిందని వారిలో 5 000,000 మంది దృష్టి మాంద్యము ఉన్నదని వారిలో 500,000 మంది దృష్టి మాంద్యంవల్లనివి లేయలేకుండాపోయారు.

బొంబాయిలో పిల్లల చెత్తుకుప్పలు పోయిన సంఘటనల తగ్గుదల

బొంబాయి, నవం 27

గ్రేటర్ బొంబాయిలో పిల్లలను తీసుకెళ్ళి చెత్తకుప్పలో వేసిన సంఘటనలు పెరుగుట లేదని బొంబాయి డిప్యూటీ మేయర్ శ్రీ జ్ఞానదేవ్ తెలిపారు. 1960-61లో 80 సంఘటనలు, 1961-62లో 80 సంఘటనలు జరిగినవని తన వాదాన్ని సమర్థించుటకు మంత్రి తెల్పినట్లు తెలిపారు.

4 వ సంయుక్త వారం
విశేష ప్రదర్శన
మదన కామరాజు
కథ
(తెలుగు)
దా: కాళాకావు, రాజశ్రీ, మీనాకుమారి.
అశోక్ - హైదరాబాద్
ఆటలు: 2.45 6.30, 9.30.
మనోహర్ - పరేంద్రబాద్
ఆటలు: 6.30, 9.30.
శ్రీరాము వరంగల్
—పూర్తి ఎస్టర్స్ విడుదల.

శుశ్రూష సంమార్గంలకు పాత్రమి వ 1-2 శ్రేష్ఠ రా 11-45 వరకు (శ్రీ వాసా శ్రీరాము 7-45 వరకు) 28-11-1962 బుధవారము

"ఆ లోధించిన నగరుం దపయమ: దెలివొంది వి య తుం డై ప్రజ రక్షించె నరేంద్ర నీవు ద ద్వ ర్త నమున వెగ డు ము జవాభిరంజన మొప్పన్."

— భారతము (శాంతి)

గోల్కొండపత్రిక

ఫోన్ నెం. 35280

28 నవంబర్ 1962

బుధ వారము

పశ్చిమజర్మనీఅధ్యక్షుడు

—[0]—

పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు డాక్టర్ హీన్‌రిచ్ లూబ్కే భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆహ్వానాన్ని అంగీకరించి మన దేశ పర్యటనకు రావడము నిజముగా ముదావహమైన విషయము. పశ్చిమ జర్మనీ అధ్యక్షుడి మొన్న ఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో స్వాగతం తెలుపుచు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడిన మాటలు భారత ప్రజల హృదయాలలో మనకు అర్థమవుతున్నవి; అంతేకాదు పశ్చిమ జర్మనీ అధ్యక్షులు పర్యటనతో మన రెండు దేశాల సౌహార్ద సంబంధాలు మరింత పెంపొందగలవు; ఇది ఒక నూతన ఘట్టము; స్వేచ్ఛా ప్రపంచములోకలసి వియత్నత్వ శక్తులను మట్టుపెట్టడానికి మనము అరువిసున్న పవిత్రమైన ఉద్యమానికి యిది శుభ ప్రారంభము. పశ్చిమ జర్మనీ అధ్యక్షులతో భారతవాయకులు అనేక విషయాలను, అతిక్లిష్టమైన సమస్యలను చర్చించగలరని తెల్పవచ్చును. అన్నింటిలోను మన దేశానికి మ్యూనిస్టులు దురాక్రమణకు వ్యతిరేకముగా నడుపుచున్న పోరాటము ప్రాముఖ్యము వహించగలదు. ఈ క్లిష్టసమయములో మన దేశ ఆర్థికాభివృద్ధికి, రక్షణ సన్నాహాలకు పశ్చిమజర్మనీ మండి నిస్వార్థమైన సహాయము దొరుకవలసిన అవసరమున్నది. ఈ అవసరాన్ని పశ్చిమ జర్మనీ అధ్యక్షులు తమ పర్యటన అనుభవాల వలన మరింతగా గుర్తించగలరని ఆశించుచున్నాము.

—

ఇందోర్ కార్మికుల భారీ సమర్పణ

న్యూఢిల్లీ, నవం 27

[illegible]

'ఎసోచే' పదిహేనులు

విశాఖం

న్యూఢిల్లీ, నవం 27

భారత దేశంలో పెట్రోలియం వ్యాపారము [illegible] కంపెనీ భారత [illegible] ఇందు విశాఖం ఇస్తుంది. ఇంత [illegible] పూర్వ ఎలో పెట్రోలియం విశాఖాలు [illegible]

జాతీయ రక్షణనిధికి రైల్వే సిబ్బందిచేరు.22లక్షలకుపైగా విరాళం

న్యూఢిల్లీ, నవం 27

జాతీయరక్షణనిధికి భారత రైల్వేల సిబ్బందిమంచి అందిన విరాళాలమొత్తం ఇప్పటికే రూ. 22 లక్షలకు మించిపోయింది. పబ్లిక్ రంగంలోని ఏ ఇతర సంస్థకు చెందిన ఉద్యోగులు కూడా ఇంతవరకు ఇంత పెద్ద మొత్తం విరాళంగా పంపలేదు.

ఉత్తరప్రదేశ్‌లో [illegible] జిల్లాలోని అంబాపాలా [illegible] తెలిపిన వింతరుగాను శ్రీ మహ్మద్ [illegible] తనకు [illegible] రూ. 15 [illegible] జాతీయ రక్షణ నిధికి అనుకట్టవలసినదిగా వ్రాశారు.

ఆంధ్రకాలల దేశభక్తి

న్యూఢిల్లీలో న్యూఢిల్లీ నవగర్ల గంగాప్రసాద్ విద్యాలయ, ఆంధ్రశాఖ విద్యాలయంవారు, తమ లోపలకు అక్షరాలు యాయంతరతిన పాత్రలో నుండి వెలకు రు. 2 వందలు జాతీయ రక్షణనిధికి విరాళముగా ఇవ్వవలెనని నిర్ణయించారు. ఇదివరకే వీరు 114.88 నయా పైసలు, 2 రూపాయలు, 285 గజము అనే క్రమం పేరిటి జాతీయ రక్షణ నిధికి గాను సమర్పించి తమ దేశభక్తిని చాటుకున్నారు.

ఢిల్లీలోని హాస్పిటల్ కళాశాలలో చదివిన విద్యార్థి శ్రీ సైనాయల్ శాస్త్రి తనకు [illegible] రూ. [illegible] వెల తేలంలోని జాతీయ రక్షణ నిధికి పరిరూపాయలు విరాళం ఇవ్వవలసి నిర్ణయించారు

పశ్చిమ ఢిల్లీలోని శరణార్థుల కాలనీనుంచి రు 2828 లు

పశ్చిమ ఢిల్లీలోగల చదివ శరణార్థుల కాలనీ నుంచి రూ. 2828 లు సమీకరించి మొత్తం జాతీయ రక్షణ నిధికిగాను దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ బి.ఎన్. కాచార్‌కు అందజేయడమైంది. వారు రూపములోఇచ్చిన ఈ విరాళములో [illegible] వారుమరికి [illegible] రూపాయలు, ఒక అణా రెండు కడియం, ఆరు తంగేళాలు సమర్పించారు.

ఢిల్లీలో "కలాక్" అనే ఉర్దూ మాసపత్రిక సంపాదకుడు శ్రీ విశ్వ [illegible] మారు ప్రకటనకు భారత ప్రధానికి తమ [illegible] తగిన విధముగా సహకరించగలరని ఆశించుచున్నాము.

గృహ నిర్మాణ పునరావాస కల్పన మంత్రిత్వ శాఖ నుండి లక్షకుపైగా

కేంద్ర విద్యాశాఖ, గృహనిర్మాణ, పునరావాసకల్పన మంత్రిత్వ శాఖకు చెందిన పర్యటకశాఖలో ఇంతవరకూ జాతీయ రక్షణనిధికి రూ. 139018.38 నయా పైసలు సమాకూరాయి.

దండకారణ్య ప్రాజెక్టునందు పనిచేస్తున్న తమ ఉద్యోగులకు జీతాన్ని అంటే 101.8 రూపాయలను జాతీయ రక్షణ నిధికి విరాళముగా ఇస్తున్నారు.

ఆంధ్ర పితంతువు విరాళం

గుంటూరు లో గంగానగర్ జిల్లాలో శ్రీ కనకపూర్ పంచాయతీసమితిలో నగ్గిగ్రామనివాసి కాని అనే ఆంధ్రపితంతువు తన తీపికమాలా కట్టించి కూడ పెట్టిన 5 వందల రూపాయలను రక్షణ నిధికి సమర్పించింది. రాజస్థాన్ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ సందర్ మాలీ కైద్ యూనెల 21 వ తేదీన తమ గ్రామం సందర్శించినప్పుడు ఆమె ఈ మొత్తాన్ని అయనకు అందజేసింది.

శ్రీకనకపూర్ పంచాయతీసమితిలోని గ్రామాలలో ఉపమంత్రి అరిసిన వ్యాటన సందర్భంలో ఆర్థికశక్తిగల రక్షణ నిధికి 14 వేల రూపాయలు సమకూరాయి.

జయపూర్‌లో రాజస్థాన్ ప్రభుత్వ కార్యదర్శుల కార్యాలయ [illegible] ఇచ్చిన తరగతి సిబ్బంది యినిధికి రూ. 412 ఇచ్చారు

ఉత్తరప్రదేశ్‌లో మీరట్‌కు చెందిన శ్రీ కారదా ప్రసాద్ అనే పాఠశాల మిత్రబృందం రక్షణనిధికి రూ 10 నీలకు ఒకరెక్కను కేంద్ర ఇంజినీరింగ్, విద్యుత్ శాఖామంత్రి శ్రీ సాహిబ్ హుస్సాన్ ఇస్తీమాలు పంపారు.

పాఠశాలలో యిదివరకూ భారత [illegible] శ్రీ హెచ్. ఎస్. మాలిక్ తమ పింఛను మొత్తాన్ని [illegible] యీ విషయ పత్రికి తాలిగే [illegible] రక్షణనిధికి విరాళముగా ఇస్తున్నారు.

జాతీయ విద్యార్థి దళాల [illegible] భారీ విరాళం

[illegible] విద్యార్థి [illegible] పత్రికలు [illegible] పంపారు. [illegible] పత్రికలు [illegible] పత్రికలు [illegible] పత్రికలు

స్వాతంత్ర్యం కోసం మనం సత్యాగ్రహులు ఎలా బ్రతికారు?

మితవ్యయావశ్యకతకు నాటిరోజులు జ్ఞాపకం చేసుకోవాలి

యుద్ధ కృషికి మితవ్యయంఒక్కటే అత్యంత ఉత్తమ సాధనం. జాతీయ రంగంలో ఈ కృషిలో అతిముఖ్యమైన అంశం అతి పొదుపుగా జీవించడం. నిన్నటి రోజున దేశీయ వ్యవహారాల మంత్రి అధికార స్థాయిలలో ఈ పొదుపులో ఏమేమి చేరగలవో వివరించారు. బ్రిహాండమైన విందులు, టీ పార్టీలు మొదలైనవి మానెయ్యాలి. రక్షణ దృష్ట్యా అవసరమైతే తప్ప కొండలు పైన ఉండే వేసంగి విశ్రాంతి కేంద్రాలలో సమావేశాలు జరుపుకోడం, ప్రతినిధి వర్గాలను బయటకుపంపడం మానెయ్యాలి. రవాణా సౌకర్యాలను సాధ్యమైనంత తక్కువగా ఉపయోగించాలి. స్టేషనరీ పరుపుల వాడకం సాధ్యమైన మేరకు తగ్గించాలి. ఆఫీసులకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలలో సాధ్యమైనన్ని తక్కువ మాటలు వాడడం-ఇలాంటివన్నీ ఇందులో చేరి ఉంటాయి.

ఈ పొదుపు మన అన్ని జీవనరంగాలలోనూ కన్పించాలి. గాంధీయుగంలో క్రమశిక్షణ ఎరిగి ఉన్నవారికి నిరాడంబర జీవితం అంటే ఏమిటో బాగా తెలుసు. ఆసందర్భంలో అనూటలకు అర్థం అవసరాలు తగ్గించుకోవడం పటాటోపాలుమాని సాధారణ జీవితం గడపడం. దర్జాగా సొగసైన బట్టలు, పళ్ళు ఫలహారాలు, పిండివంటలతో భోజనం, విందులు మొదలైనవన్నీ సంతోష పూర్వకంగా, ఇష్టపూర్వకంగా త్యజించడం జరిగింది. ఆ నాటి లక్ష్యం భారత దేశ స్వాతంత్ర్యం. ఈనాటి మన లక్ష్యం భారత దేశ ప్రాదేశిక సమగ్రతను, జాతి గౌరవాన్ని కాపాడడం.

స్వాతంత్ర్య సమరం జరిగిన ఆరోజులలో కొన్ని వేలమంది సత్యాగ్రహులు తరచు కటిక నేలల మీద పడుకొని నిద్రించారు. సంవత్సరల పొదుగూతా రెండుధోవతులు, రెండుతొప్పాకాలతో కాలక్షేపం చేశారు. అప్పటివారి ఆదర్శం పొదుపు చెయ్యడం; స్వయం సహాయకంగా తయారు కావడం, గాంధీ మహాత్ముడు, ఆయన అనుచరులు అవలంబించిన నిష్ట ఆ పాదిపతనం వారి జీవిత రంగాలన్నింటిలోనూ ప్రతిఫలించాయి.

1926లో గాంధీజియంగ్ ఇండియా పత్రికలో ఒక వ్యాసంలో త్యాగంతో కూడిన జీవితమే గొప్ప కళాఖండంగా పరిగణింప బడుతుందని, అటువంటి జీవితంలోనే నిజమైన ఆనందంకన్పిస్తుందని అన్నారు.

వంటపరమైన విషయం ఏమంటే ఈ రకం జీవన విధానం మనకేమీ కొత్తకాదు. ఆయన క్రింద శిక్షణ పొందిన పాత తరానికి చెందిన వారు ఇప్పుడు మనతో ఉన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో మన దృష్టిని ఈ రకం జీవన విధానం వైపునకు మరలించాలి. ఇదేమీ కష్టమైన విషయం కాదు. తమంతటతామే ఈ విధానం అవలంబించడానికి పెద్ద ప్రయత్నం ఏమీ అక్కరలేదు.

ఎక్కడో హోటళ్ళలో విశ్రాంతి భవనాలలో బద్ధకంగా, సరదాగా గడిపివేయవలసిన రోజులు కావివి. వగలపెట్టుకొని లేచా అందమైన దుస్తులు వేసుకొని కులుకుతూ తిరిగేవే సమయం కాదిది. ఇటువంటి విపత్కర పరిస్థితిలో- ధర్మాధర్మ వివేచన, దయాదాక్షిణ్యాలు లేని శత్రువులు దేశం పైన దాడిచేస్తున్నసమయంలో అటువంటి జీవితం గడపడం జాతి శ్రేయస్సుకు భంగకరం, నిరాడంబరత ఈనాటి పద్ధతి కావాలి. అట్లా మనం పొదుపు చేసిన డబ్బు రక్షణ బాండ్లలో మదుపు పెట్టాలి. హిమాలయ పర్వతాలమీదుగా మన మీద పడ్డానికి వస్తున్న చైనా పెమధూతాన్ని ఆడలించి, తరిమి కొట్టడానికి ఇదొక్కటే మార్గం. ఆధునిక నాగరికతలో శారీరక సౌఖ్యం, వ్యక్తిగత సంక్షేమం సాధించుకోవడం ఒక భాగంగా కన్పిస్తున్నది. ఇది చాలా సంకుచిత దృక్పథం. ఆలోచనా పరుడైన విజ్ఞత కలిగిన వ్యక్తికి ఈ దృక్పథం నచ్చదు.

దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మనం చెప్పే విషయంక్లుప్తంగా, స్పష్టంగా చెప్పాలని మాటలు, కాలం మితంగా వాడుకోవాలని వాటిని వృథా చెయ్య కూడదని ఉత్తరువు చేసింది. ఈ పద్ధతి చాలా ఉత్తమమైనదని గాంధీగారు పూర్వం మనకు స్పష్టం చేశారు.

ఈ క్లిష్ట పరిస్థితిలో ఈ విషయాలన్నీ జ్ఞాపకం తెచ్చుకొందాం. అది నిరాడంబరంగా జీవిస్తూ అత్యున్నతమైన భావన చేసిన మన పూర్వీకుల జీవనపరంపరని ఒక్కసారి జ్ఞాపకం చేసుకొని ఆ పద్ధతిని అలవరచుకొందాం. కొత్తగా అన్నట్లు మానసికమైంది.

అనుకోకుండా యుద్ధం వచ్చింది. దుర్మార్గుడైన శత్రువు మనపై దురాక్రమణ సాగిస్తున్నాడు. మనం మన జవాన్ల కొరకు వ్యక్తిగత సౌఖ్యం, భాగ్య విశేషాలు త్యజించ వలసి ఉన్నది. ఎందుకంటేవారు- దుర్గమ ప్రాంతాలలో- ఎత్తైన మంచుకొండ మీద భారత దేశ ప్రాదేశిక సమగ్రతను, భారత జాతి గౌరవాన్ని కాపాడడం కోసం తమ రక్తాన్ని ధారపోస్తున్నారు. ప్రాణాలను అర్పిస్తున్నారు. వారికోసం మనం ఈ త్యాగాలు చెయ్యాలి.

—...—

సైనికులకు బహుమతులు

వివరాలను గురించిన సమాచారం

హైదరాబాద్, నవంబరు 27

సరిహద్దులలో శత్రువుతో పోరాడుతున్న మన సైనిక దళాలకు వెచ్చని దుస్తులు, ఇతర వస్తువులు బహుమతులుగా అనేక సంస్థల నుంచి వస్తున్నాయి. బనీన్లు, డ్రాయర్లూ, సాక్స్, మేజోళ్ళు, గ్లోవ్స్, పుల్లోవర్లు, దుప్పట్లు, నూలుదుప్పట్లు, పజమా సూట్లు, శస్త్ర చికిత్స కువయోగించే బాటన్ పూలు, బ్యాండేజి గుడ్డలు సైనికులకుఉపయోగిస్తాయి.

రేడియో సెట్లు, ముఖ్యంగా ట్రాన్సిస్టర్లు, ఇండోర్ ఆటవస్తువులు టాయిలెట్ వస్తువులు, పుస్తకాలు, పత్రికలు,మనసైనికుల కువయోగంగా వుంటాయి. ఇట్టి వాటిని సమీపంలో గల మిలిటరి హెడ్క్వార్టర్స్‌లోగాని, విమానదళకేంద్రంలోగాని అందజేయవచ్చు. ఆప్యాకేజీల మీద లోపలనున్న వస్తువుల పేర్లను స్పష్టంగా తెలపాలి.

ఇంకా ఏమైనా సమాచారం కావాల్సివస్తే కార్యదర్శి, జిల్లా సైనిక నావిక, వైమానిక బోర్డు, డిరెక్టరేట్ ఆఫ్ నేషనల్ ఎంప్లాయ్‌మెంట్ సర్వీసు, బహదూర్ మంజిల్ సైఫాబాద్, హైదరాబాద్—4ను సంప్రదించవచ్చు.

నిజాంకళాశాల తెలుగు సారస్వత సమితి కవి సమ్మేళనం

హైదరాబాద్, నవంబర్ 27

నిజాం కళాశాల తెలుగు సారస్వత సమితి ఆధ్వర్యములో మహాకవి "సరస్వతీ పుత్ర" శ్రీమాన్ పుట్టపర్తి నారాయణాచార్యుల అధ్యక్షతన సాలార్ జంగ్ హాలులో కవి సమ్మేళనము 25వ తేదీనాడు జరిగినది. శ్రీ దాశరథి, శ్రీ బోయి భీమన్న, శ్రీ శివానంద, మాడభూషి వెంకటాచార్యులు, శ్రీ అరిపిరాల విశ్వం, శ్రీ మురళీధర్, శ్రీ వి. వి. రంగారావులు పాల్గొన్నారు.

సమితి అధ్యక్షులు శ్రీ వి. యాదగిరి స్వాగతము తెలిపి, ప్రజల్లో అణగారి పోయిన వీర రసం, వైరి మూకలను తునిమి చెండాడెడి శౌర్యం కవి వల్లనే కల్గుతుందని ఈఅత్యవసర పరిస్థితుల్లో వీరుని ఖడ్గమెంతో కవి కలం కూడ అంతే అవసరమని అన్నారు.

శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు అధ్యక్షోపన్యాసములో దురహంకార పూరితుడైన చైనా వారి దురాక్రమణను ఖండిస్తూ కవులు వీర రసపూరితమైన పద్యాలు గేయాలు వాటికలు రచించాల్సిందిగా వక్కాణించారు. తదుపరి వారు శివ తాండవంలోని ఒక ఘట్టాన్ని వినిపించారు. సమితి కార్యదర్శి యం. సత్యనారాయణరావు వందన సమర్పణము గావించారు.

.....

హైదరాబాదు జిల్లా హిందీ ప్రచారక మండలి

హైదరాబాద్, నవంబరు 27

హైదరాబాదు జిల్లా హిందీ ప్రచారక మండలి వార్షిక సర్వసభ్య సమావేశము 18వ తేదీనాడు జరిగినది. సమావేశమునకు మండలి ఉపాధ్యక్షులైన శ్రీ మధుసూదన చతుర్వేది అధ్యక్షత వహించిరి. 1962 ఆదాయ వ్యయములు, వార్షిక నివేదిక పక్షపాతముగా సంగీకరింపబడినవి. దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) సాధారణ సభకు ఈక్రింది సభ్యులు ప్రతినిధులుగా నెన్నుకొనబడిరి;

మధుసూదన చతుర్వేది, ఆడుసుమిల్లి కృష్ణమూర్తి, కె. వెంకటరాములు, వాసిరెడ్డి సీతాదేవి, ఉన్నవ మదనమోహనరావు.

హైదరాబాదు జిల్లా హిందీ ప్రచారక మండలి

హైదరాబాద్, నవంబరు 27

హైదరాబాదు జిల్లా హిందీ ప్రచారక మండలి వార్షిక సర్వసభ్య సమావేశము 18వ తేదీనాడు జరిగినది. సమావేశమునకు మండలి ఉపాధ్యక్షులైన శ్రీ మధుసూదన చతుర్వేది అధ్యక్షత వహించిరి. 1962 ఆదాయ వ్యయములు, వార్షిక నివేదిక పక్షపాతముగా సంగీకరింపబడినవి. దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) సాధారణ సభకు ఈక్రింది సభ్యులు ప్రతినిధులుగా నెన్నుకొనబడిరి;

మధుసూదన చతుర్వేది, ఆడుసుమిల్లి కృష్ణమూర్తి, కె. వెంకటరాములు, వాసిరెడ్డి సీతాదేవి, ఉన్నవ మదనమోహనరావు.

వేదాంతవర్ధినీ కళాశాల భవిష్యత్తు

దేవాదాయ శాఖయే నిర్వహించాలని మంత్రిణికి మెమొరాండం

హైదరాబాద్, నవం 27

"గత వారంలో రాష్ట్ర దేవాదాయశాఖా మాత్యులు శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి సీతారాంబాగు దేవాలయ సందర్శనకై సీతారాంబాగు రెసిడెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి స్వాగతము చెప్పి పరిసరప్రాంతములను చూపించినారు. మంత్రిణి తమశాఖ సిబ్బందితో దేవాలయమును అచుట్టుపట్ల వృథాగా పడి ఉన్న స్థలాన్ని చూచి తమ విచారాన్ని వ్యక్తపరిచారు.

దేవాలయమును చూచిన తర్వాత "వేదాంత వర్ధినీ సంస్కృత కళాశాల" ఉపాధ్యాయులు, విద్యార్థులు, సీతారాంబాగ్ రెసిడెంట్స్ అసోసియేషన్ వారు కళాశాలా వరణలో మంత్రిణిని ఉచితరీతిని సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ తమ కళాశాల అభ్యున్నతి కొరకు సహాయ పడవలసిందిగా మంత్రిణిని కోరినారు. ఆ విధన సీతారాంబాగ్ రెసిడెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి మంత్రి గారికి, ఎనిమిది పేజీల మెమొరాండమును సమర్పించినారు. సమయాభావంవల్ల కార్యదర్శి గారు అందులోని ముఖ్యాంశాల్ని సంక్షిప్తంగా చెప్పినారు. సుమారు 133సంవత్సరాల చరిత్రగల సీతారాంబాగ్ దేవాలయము ఉండాల్సినంత అభివృద్ధిలో లేదని. ముఖ్యంగా ఈ ప్రాంతములో దాలావరుగా ఉంటూ ఉన్న సుమారు ఎనభైకుటుంబాలవారికి, కనీసపు పారిశుద్ధ్యములు(స్త్రీలకైవా) మరుగుదొడ్లు, వీధిదీపాలు, చాలినన్ని నీటి కొళాయిలు, ఇంటింట విద్యుచ్ఛక్తి సౌకర్యము మున్నగునవేవియు లేవనీ, ఇందుకై పురపాలక సంఘము మున్నగు శాఖలకు వ్రాసికొన్నప్పటికీ ఎట్టి ఫలవంతములైన మార్పులు రాలేవని రెసిడెంట్స్ అసోసియేషన్ కార్యదర్శి మంత్రిణికి ఒక మెమొరాండం అందజేస్తూ తెలిపారుని ఆయన మెమొరాండములో 16 కోరికల్ని మంత్రిణికిఅందజేశారు. "వేదాంత వర్ధినీ సంస్కృత కళాశాల" ప్రస్తుతము ఆర్థికముగా చాలా బాధపడుచున్నదని, అందుకై దేవాదాయశాఖవారే ఈ కళాశాలను తీసుకొని రాష్ట్రములోని మిగతా దేవాలయాలక్రింద ప్రాచ్య కళాశాలలు నడుస్తున్నట్లు గానే నడుపవలెనని కూడా కోరబడింది. మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి యీఅంశాలు పరిశీలిసామని వాగ్దానం చేశారు.

—...—

రక్షణనిధి సేకరణకృషి

ప్రదర్శనలపై వినోదపు పన్ను మినహాయింపు

హైదరాబాద్, నవంబరు 27

జాతీయ రక్షణనిధికి నిధులు సేకరించడానికి రాష్ట్రంలో ఏర్పాటు చేసే సినిమా ప్రదర్శనలు, వినోద కార్యక్రమాలు. ఇంకా అటువంటి ఇతర కార్యక్రమాలకు వినోదపుపన్ను చెల్లింపును మినహాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీ చేసింది. అయితే ఈ మినహాయింపు కొన్ని నిబంధనలకు లోబడి వుంటుంది ఆకార్యక్రమము నిర్వహణకయ్యే వ్యయం మొత్తం ఆ కార్యక్రమానికి వసూలయ్యే మొత్తంలో 25 శాతం మించకూడదు. అంతేగాక ఆ కార్యక్రమం ఖర్చుల వివరాలను కార్యక్రమం అయిన తర్వాత 15 రోజులలో పన్ను వినోదపు పన్ను అధికారికి అందజేయాలి.

—...—

ఉన్నత ప్రాంతాల్లో నివసించేవారికిఆయువు అధికం

మాస్కో, నవంబరు 27

కిర్గిజియా ఉన్నత ప్రాంతాల్లో నివసించే వారి ఆహారం ప్రధానముగా మాంసంతో, ఎక్కువ పాలు బ్రెడ్ రోల్ తోనే కూడివున్నా వారికి సరాసరి ఆయువు, అధిక రక్తపు పోటు మొదలైనవి రావటం లేదు. ఇటీవల కిర్గిజియా విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన విజ్ఞాన శాస్త్ర వేత్తలు యీ ప్రాంతాల్లో నివశించే 5,000 మందిని పరిశీలించి పరిశోధనలను జరిపినపిదట యిది తేలింది. ఈ ప్రాంతాల్లో వున్న ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన వారిని కొంత కాలం తర్వాత పరిశీలించగా వారి ఆరోగ్య స్థితి ముందటకంటే బాగుపడినట్లువ్యక్తమయింది. ఇక్కడికి వచ్చిన అధిక రక్తపు పోటు రోగులు అధికరక్తపు పోటు తగ్గింది.

విజ్ఞాన శాస్త్ర వేత్తలు. డాక్టర్లు జరిపిన పరిశోధనలు హృదయ వ్యాధులకు సంబంధించిన రోగులపైన ఉన్నత ప్రాంతాలవాతావరణం అనుకూల ప్రభావాన్ని కలుగ జేస్తుందని తెలియజేస్తున్నాయి. కిర్గిజియా విజ్ఞాన శాస్త్ర వేత్తలు కొండలపైని ఉన్నత ప్రాంతాల్లో కుక్కలతో కూడా పరిశోధనలను జరుపుతున్నారు.

రక్తం నిలవచేసి ఎక్కించే యంత్రాలు

బ్రిటిష్ రెడ్‌క్రాస్ సంస్థనుండి సహాయం

లండన్, నవంబరు 27

రక్తం నిలవచేసి గాయపడిన వారికి ఎక్కించడానికి ఉపయోగపడే రెండు యంత్రాలను భారత దేశానికి బ్రిటిష్ రెడ్‌క్రాస్ పంపిస్తున్నదని ఇక్కడ ప్రకటించబడింది భారత రెడ్‌క్రాస్ అభ్యర్థనపై విమానంలో కొద్ది రోజులలో ఈయంత్రాలను భారతదేశానికి పంపిస్తారు.

వీటి ఖరీదు పౌం,000-బ్రిటిష్ రెడ్‌క్రాస్ సంఘం చెల్లిస్తున్నది. భారత సైనికులలో గాయపడిన వారికి రక్తం ఎక్కించడానికి వీటిని ఉపయోగిస్తారు.

భారత రక్షణ నిధికి బ్రిటన్ అంతటా కృషి

తమదేశంలోని వారికి సహాయపడేందుకు బ్రిటన్ అంతటా భారతీయులు "యుద్ధనిధి" విరాళాలు సేకరణ ప్రారంభించారు, ఇప్పటికేభారత హైకమీషనర్ కార్యాలయానికి కొంత విరాళం అందజేశాము విరాళాల సేకరణ ఇంకా జరుగుతుంది" అని లండన్‌లోని వై. ఎమ్. సి. ఎ భారత విద్యార్థి సంఘం, హాస్టల్ ప్రకటించింది, ఈహాస్టల్‌లో500మంది ఉన్నారు.

న్యూకాజిల్ అపాన్ టైన్‌లోని భారత వ్యాపారస్థులూ, విద్యార్థులూ పౌ 2000 విరాళంగా సేకరించి భారత హైకమీషనరుకు పంపించారు. ఆనగరంలో సుమారు 1,000మంది భారతీయులున్నారు. భారతీయ సంఘం అధ్యక్షులు శ్రీమతి హెచ్. చౌధురి

దక్షిణ వేల్స్‌లో వసూళ్ళు

భారత రక్షణనిధికి ప్రారంభ కృషిగా పౌ1,000 విరాళంగా వసూలు చెయ్యాలని దక్షిణ వేల్స్‌లోని భారతీయులు నిర్ణయించారు. కార్డిఫ్, స్వాన్‌సీ, న్యూపోర్ట్, వేల్స్ లోయలలోని 5000మంది భారతీయుల వద్దా ఇంటింటికి వెళ్ళి విరాళాలు వసూలు చేస్తున్నారు.

పంజాబ్ నుంచి 80 సంవత్సరాల కిందట కార్డిఫ్‌కు వెళ్ళి స్థిరపడిన గ్యాంబి హార్నన్ సింగ్ కార్డిఫ్ యీనిధి సేకరణసంఘానికి కోశాధికారి. దక్షిణ వేల్స్‌లో ఉంటున్న కొంతమంది భారతీయుల కుటుంబాలు భారతదేశంలో చిక్కులలో ఉన్న ప్రాంతాలలో ఉన్నాయి.

భారత సైనికుల కోసం ఆయుధాలనూ, ఉన్ని దుస్తులనూ కొనడానికి యీడబ్బును వినియోగిస్తారు.

—...—

భారత సైనిక కళాశాలలో చేరగోరే అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష

న్యూఢిల్లీ, నవంబరు 27

డెహరాడూన్‌లోని రాష్ట్రీయ భారత సైనిక కళాశాలలో చేరగోరే అభ్యర్థులకు 1963 ఫిబ్రవరి 11,12 తేదీలలో వివిధ కేంద్రాలలో ఒకపరీక్ష నిర్వహించబడుతుంది. ఇందులో శిక్షణ పూర్వక పరీక్ష, మౌఖిక పరీక్ష రెండూ ఉంటాయి. ఈపరీక్షలో అర్హత సంపాదించిన అభ్యర్థులు ఎంపికకోబడిన కొన్ని సైనిక ఆసుపత్రులలో వైద్య పరీక్షకు హాజరుకావాలి. ఈవైద్య పరీక్షలో అర్హత సంపాదించిన వారి దరఖాస్తులు మాత్రమే అంతిమంగా అభ్యర్థులను ఎంచుకునే నిమిత్తం పరిశీలించబడతాయి. అంతిమంగా ఎంచుకోబడిన అభ్యర్థుల పేర్లను ఆయా రాష్ట్రప్రభుత్వాలకు తెలియచేస్తారు. రాష్ట్రీయ భారత సైనిక కళాశాల ప్రిన్సిపాలు ఆయా అభ్యర్థులకు జాబు వచ్చి కళాశాలలో చేరవచ్చునన్న విషయం తెలియచేస్తారు.

అభ్యర్థులు నిర్ణీత ఫారాలలో దరఖాస్తులను (రెండేసి ప్రతుల చొప్పున) 1963, జనవరి 15వ తేదీలోగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకు పంపుకోవాలి. కళాశాలలో చేరగోరే అభ్యర్థుల వయస్సు 11 సంవత్సరాలకు తక్కువ ఉండకూడదు. అయితే 1963 జూలై 1వ తేదీనాటికి వారికి 12 సంవత్సరాలు వచ్చిఉండకూడదు. వయఃపరిమితికి సవరించిన నిబంధనలు నడలించబడవు.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారాలు సమీపాన పరిపాలనా ప్రధాన కార్యాలయాలు రాష్ట్రీయ భారత సైనిక కళాశాల ప్రిన్సిపాలుకు లేదా రాష్ట్ర ప్రభుత్వాల లేదా పరిపాలన శాఖల ఆఫీసర్లకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభ్యర్థులు "ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ పరీక్షల కమీషను కార్యదర్శి, మహాభూషాణ్ మంజిల్, జాంబాగ్, హైదరాబాదు" అన్న చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును.

అమెరికాలో విదేశీ పెట్టుబడులకు కూడా ప్రోత్సాహం

వాణిజ్య చర్చలకు నేడు ఢిల్లీ వస్తున్న అమెరికా వాణిజ్య మంత్రి విధానం

న్యూఢిల్లీ, నవంబరు 27

"దేశాల మధ్య రాకపోకలు, వ్యాపారం పెరిగేట్టు చేసుకోవాలి. రాకపోకల వల్ల వ్యాపారం బలపడుతుంది, వ్యాపారం గమక జయప్రదంగా ఉభయులకీ లాభసాటిగా సాగితే మైత్రి పెరుగుతుంది" అని అమెరికా వాణిజ్య శాఖమంత్రి లూథర్ హాడ్జెస్ ఈఅభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

అమెరికా వాణిజ్యమంత్రి హాడ్జెస్ ఈనెల 28వ ఢిల్లీ వస్తున్నాడు. ఇక్కడ మూడురోజులుండి వ్యాపారం, యాంత్రిక పరిశ్రమల గురించి భారత ఉన్నతాధికారులతో మాట్లాడుతారు.

శ్రీ హాడ్జెస్ 1960లో వాణిజ్య శాఖమంత్రి అయింది మొదలు అదివరకు అమెరికా పట్ల వాణిజ్య ప్రపంచంలో ఉన్న ఒక ఆపోహను తొలగించటానికి గట్టిగా కృషి చేస్తున్నాడు. అమెరికా ఎల్లప్పుడూ తన వస్తువులను ఎగుమతి చేయటానికి చూస్తుంది గాని తనదేశంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించదన్న అపవాదు-అపవాదు మాత్రమేనని రుజువు చేయటం ఆయన సంకల్పమని తెలుస్తున్నది.

ఉభయకారకమైన అంతర్జాతీయ వాణిజ్యం పట్ల ఇటువంటి విశ్వాసం గల వ్యక్తి ఇప్పుడు అమెరికా వాణిజ్య శాఖ మంత్రిగా ఉన్నాడు. శ్రీ హాడ్జెస్ మంత్రి అయిన తరువాత ఈ శాఖలో ఎన్నోమార్పులు తెచ్చి కొన్ని కొత్త విభాగాలు ఏర్పాటు చేయించాడు. ఆయన ఏర్పాటు చేయించిన వాటిల్లో అంతర్జాతీయ వ్యాపార కార్యకలాపాల బ్యూరో, అంతర్జాతీయ కార్యక్రమాల బ్యూరో అమెరికన్ ట్రావెల్ సర్వీస్ వంటివి ఉన్నవి.

అమెరికా వాణిజ్యశాఖ 1903లో ఏర్పాటు చేయబడింది. వ్యాపారం, రవాణా, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన సైన్సు, టెక్నాలజీ రంగాలలో ప్రజలకు సేవ చేయటం ఈశాఖ ఉద్దేశ్యం. ప్రయివేటు వ్యాపారం వ్యవస్థ అమెరికన్ ప్రజానీకపు అవసరాలను తీర్చటంలో ఈశాఖ తోడ్పడుతుంది. ఈ వాణిజ్య శాఖలో మొత్తం, 30,000 మంది సిబ్బంది ఉన్నారు.



ఇది అమెరికన్ సాగర పరిశోధక నౌక "ఆర్గో". హోరైజన్ అనే మరొక అమెరికన్ సాగర పరిశోధక నౌకతో కలిసి ఇది మూడు నెలలు హిందూమహా సముద్రంలో పరిశోధనలు జరిపి, మధ్య కొచ్చిన్ పోర్టుకు వచ్చింది. హిందూ మహాసముద్రంలో మిగతా సముద్రాలలో కంటె ఎక్కువ జలచరాలున్నాయి. ఈసముద్ర తీరాలలోఉన్న దేశాలలో ప్రపంచ జనాభాలో నాలుగవ వంతుఉన్నది.

నిజామాబాద్ జిల్లాలో పంచాయత్‌రాజ్ వ్యవస్థ

మూడవవార్షికోత్సవ సందర్భంగా నాల్గు లక్షల విలువగల పనులు ప్రారంభం

(మా ప్రత్యేక విలేఖరి)

నిజామాబాద్, నవంబరు 27

ఆంధ్ర ప్రదేశ్‌లో 1959 వ సంవత్సరమున ప్రవేశ పెట్టబడిన పంచాయత్ రాజ్య వ్యవస్థ నానాటికి అభివృద్ధి పొందినది. నేడు నిజామాబాద్ జిల్లా పరిషత్తు ఆధ్వర్యములో పదకొండు పంచాయతీ సమితులు ఒక పూర్వ విస్తరణ కేంద్రము యిప్పుడు పనిచేస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలోని అన్ని గ్రామాలలో సమాజ వికాస కార్యక్రమం అమలు జరుగుతున్నది. పంచాయత్ రాజ్ వార్షికోత్సవ సందర్భమున 157 మంచినీటి బావులు, 137 రహదార్లు, 64 భవన నిర్మాణ కార్యక్రమాలు 147 ఇతర అభివృద్ధి కార్యక్రమాలను రూ. 4 లక్షల రూపాయల విలువగల ప్రజా సహకారంతో ప్రారంభించడం జరిగినట్లు తెలుస్తున్నది. పంచాయత్ రాజ్ ప్రథమవార్షికోత్సవసందర్భంగా రెండున్నరలక్షలు, ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా మూడు లక్షల రూపాయల విలువగల అభివృద్ధి కార్యక్రమపు పనులు పూర్తి అయినవి.

1958-59, 1959-60 సంవత్సరములో అధికారోత్పత్తికై జిల్లా సలిపిన కృషికి, సాధించిన ఫలితములకు ప్రభుత్వము జిల్లా పరిషత్తుకు 20 వేల రూపాయల విలువగల రెండు సామాజిక బహుమతులను ఇచ్చినది. కరువు నివారణ నిమిత్తం ప్రభుత్వము 1961 లో ఇచ్చిన 3 లక్షలు కాక జిల్లా పరిషత్తు నిధులమీద మూడు లక్షలు కేటాయించి జిల్లాలో 21 మైళ్ళ పొడవు గల పెద్ద రోడ్ల నిర్మాణం ఇంకా 17 మైళ్ళ పొడవుగల పాత రోడ్లను మరమ్మత్తు చేశారు. తెలంగాణ ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాల కింద ఈ జిల్లాకు కేటాయించిన 10 లక్షలతో 64 మైళ్ళ పొడవు రోడ్లను పరిషత్తు నిర్మించింది.

పట్టణ యువ జన సంఘం సమావేశం

నిజామాబాద్ పట్టణ యువజన సంఘం ఇటీవల శ్రీ. యం. రామస్వామి అధ్యక్షతన సమావేశమైనది. సంఘ కార్యదర్శి శ్రీ. యం. తిరుపతి రావు శ్రీ. తిరుపతి నేని గోపీచంద్ మృతికి సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ఎకగ్రీవముగసభ ఆమోదించినది.

సరిహద్దులో వీరస్వర్గం అలంకరించిన సైనికుల కుటుంబాలకు కూడ గాఢ సంతాపము తెలియజేస్తూ తీర్మానించబడింది.

శ్రీ. బి. ఎడ్డెన్న (గిరిరాజ్ కళాశాల అధ్యక్షులు) పి. నారాయణరెడ్డి (పాళ రెడ్డి డి కళాశాల అధ్యక్షులు) సుబాష్చంద్రరెడ్డి ఎం. సింగ్ కుమారి సామ్రాజ్య లక్ష్మి, సుశీల ఉపన్యసించారు.

కొత్తగా ఈ దిగువ సభ్యులను కార్యవర్గ సంఘంలోకి తీసుకొన్నారు: కుమారి. పి. ఛాయాదేవి, శాంతకుమారి, విప్లవ కుమారి, సుశీల, అన్వర్ రషీద్ నలోని, టి. సుబ్బారావు, పి. నారాయణ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి.

బంగాళదుంపకు తెగులు: నివారణోపాయం

న్యూఢిల్లీ, నవంబరు 27

నీలగిరిలో బంగాళదుంప పంటనాశనానికి తెగుళ్ళకు, కీటకాలకు గురిఅయ్యిందని వార్తలు వచ్చేయి. ఇట్టి అరిష్టాల్ని అరికట్టడానికి జర్మనీలోని మాక్స్ ప్లాంక్ ఇనిస్టిట్యూట్ నివారణోపాయాలు కనుగొంది. ఈకేంద్రములో జరిగే పరిశోధనా కృషి ఫలితాలు ప్రపంచ రైతులకు బాగా ఉపకరిస్తాయి.

కొలోనులో ఉన్న వృక్ష గణాభివృద్ధి పరిశోధనకేంద్రం మాక్సుప్లాంక్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యమున పని చేస్తున్నది. ఇచ్చట అపూర్వమైన ఫలపరిశోధన సాగుచున్నది. వింతగా గొలిపే చెర్రిపళ్ళు, పుల్లనిచెర్రీలు అపురూపమైన పరిమాణాల్లో కాయిస్తున్నారు.

బంగాళా దుంపల్లో పునాసకాపు నిచ్చే రకాలు అభివృద్ధి చేస్తున్నారు. అకాలంలో పంటకు రాపడంవల్ల వాటికి మంచి గిరాకీ ఉంది. దక్షిణ అమెరికా ఆండీస్ రకానికి మామూలు రకానికి సంకర- గడ్డాభివృద్ధి సూత్రం మీద ఈక్రొత్త రకం రూపొందింది. ఆండీస్ రకం త్వరగా పండు వచ్చేస్తుంది. పైగా మంచుకు తట్టుకొనదు. మామూలు రకం రుచిగా ఉండడంవల్ల ఈరుచి ఆకర్షిత క్రొత్త రకానికి అబ్బింది. ఈపునాస రకాన్ని ఇంకను త్వరగా పాతితే మంచు ఉష్ణోగ్రత కంటె తగ్గినా పంట చెడిపోదు. ఇట్లు చేయడానికి పశ్చిమ జర్మనీలో నిశ్చయించారు. అయితే ఈపంటకు కీటకారిష్టంఒకటి వచ్చేలాగుంది. అందుకని కీటకదోషంమండి తట్టుకునేక్రొత్త రకాన్ని రూపొందించే ప్రయత్నంలో ఉన్నట్లు ఒకవిజ్ఞాని అన్నారు. ఈ క్రొత్తరకం బంగాళదుంప! "హాంతి" అనేదానితో కలిగి ఉంటుంది. కీటకం పంటనాశనం "హాంతి" వారకతలుగు ఒడే అట్టి [illegible] ఉంది. ఇప్పటికి పశ్చిమజర్మనీలో [illegible] ఉన్న మొక్కలలో [illegible] దుంప [illegible] మాక్సుప్లాంక్ ఇనిస్టిట్యూట్‌లో రూపొందింప బడిన పరిశోధనల మీదనే ఆధారపడియున్నది.

పాత కమతంమీద క్రొత్త పద్ధతిలో ఒక నిర్మాణాన్ని కట్టారు. ఇచ్చట నేడు ఇరవై ఎనిమిది మంది విజ్ఞానులు అత్యధునాతన వ్యవసాయ పద్ధతులను రూపొందించి కర్షకులకు తెలియచేసే ప్రయత్నంలో ఉన్నారు. వీరు కోబాల్టు అరవై, అతి నీల లోహితకాంతి వంటి ఇటీవలి రాసాయనిక ఫలితాలు వ్యవసాయరంగంలో ప్రవేశపెట్టే పనాన్నాహంలో ఉన్నారు.

మొక్కలలో వంశక్రమానుగతంగా వచ్చే లక్షణాల్ని మార్పు చేయడంలో ఆధునిక పద్ధతుల నవలంబించు చున్నారు. ఒకోసారి అకులు చీలి పోవడం గాని, విశారం రావడం గాని జరిగి పరిశోధన నిష్ఫలము అవడం కూడకద్దు. ఒకోసారి మొక్కలు వేలకు కూలి రాకనరూపం పొందడం కూడ లేకపోలేదు. వీటిని నాలుగైదు ఏళ్ళపాటువిజ్ఞానులు పరీక్షచేసి అప్పుడు శ్రేష్ఠమని తేలిన

గ్రామవార్తలు

మడికొండలో చైనాసుర దహనం

మడికొండ, నవంబరు 27

మడికొండ గ్రామములో విద్యార్థులు, యువజన కాంగ్రెసు కార్యకర్తలు, యువకులు, దాదాపు రెండు వేల మందికలసి ఇటీవల బ్రహ్మాండమైన ఊరేగింపు తీసి గ్రామ చౌకులో చైనాసుర దహనం నిర్వహించారు. తర్వాత జరిగిన సభలో చైనా దురాక్రమణకు నిరసన తెలుపుచు మృతిచెందిన మన భారత సైనికులకు జోహార్లు అర్పించారు. జాతీయ రక్షణనిధికి ప్రతియువకులు, పెద్దలు, చిన్నలు, ఆడ మగ అనే భేదము లేకుండా నీసము మనిషి ఒకరూపాయి చొప్పున ముడటి విరాళము ఇచ్చుటకు దృఢముగా సంకల్పించుకొన్నారు కూడ.

ప్రపంచ ఉపాధ్యాయ చార్టర్ దినోత్సవం

సంగారెడ్డిలో రక్షణ దినోత్సవంతో కలిపి నిర్వహణ

సంగారెడ్డి, నవం 27

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘము ఆదేశానుసారము ప్రపంచ ఉపాధ్యాయ - చార్టర్ దినోత్సవము జాతీయ రక్షణ దినోత్సవముగా సంగారెడ్డిలో జరుపబడినది.

స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు కనీసము 250మంది నగరములో బ్రహ్మాండమైన ఊరేగింపు తీసి గ్రామ చౌకులో చైనాసుర దహనం నిర్వహించారు. తర్వాత జరిగిన సభలో చైనా దురాక్రమణకు నిరసన తెలుపుచు మృతిచెందిన మన భారత సైనికులకు జోహార్లు అర్పించారు. జాతీయ రక్షణనిధికి ప్రతియువకులు, పెద్దలు, చిన్నలు, ఆడ మగ అనే భేదము లేకుండా నీసము మనిషి ఒకరూపాయి చొప్పున ముడటి విరాళము ఇచ్చుటకు దృఢముగా సంకల్పించుకొన్నారు కూడ.

కొడకండ్ల పంచాయత్ సమితి సమావేశం

రక్షణనిధికై విస్తృతంగా విరాళాల వసూలు

కొడకండ్ల, నవం 27

కొడకండ్ల పంచాయతి సమితి సర్వసభ్యసమావేశము నవంబరు 15 న శ్రీ ఎస్. యెతిరాజారావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్రములోఉన్న జనాభాపైతల ఒక్కంటికి రూపాయిచొప్పున విరాళములు ప్రోగుచేయవలయుననిభావిస్తూ అప్రకారం సమితి ప్రాంతమునందలి జనాభామంది రు. 98,949 విరాళములద్వారా ప్రోగుచేయవలయునని శ్రీ ఎస్. యతిరాజరావు తీర్మానము తెగా పత్రికవముగా ఆమోదింపబడింది. సమావేశమునకు హాజరైన సభ్యులు తమ తమ గ్రామములో విరాళములద్వారా పోగుచేసిన మొత్తములను అధ్యక్షులకు సమర్పించారు. ముఖ్యముగా రామవరము గ్రామములోని 92 సంవత్సరాలవృద్ధురాలు తనవద్దనున్న ఒకే ఒక బంగారు గాజును రక్షణ నిధికై విరాళ మొసంగి తన దేశభక్తిని నిరూపించుకొన్నది. అదే గ్రామములోని కొందరు మహిళలు చెవిరమ్ములు ముక్కుపోగులు రక్షణ నిధికై నొసంగిరి.

ఈసమావేశమందు అందజేయబడిన రు. 2108.30 ల విరాళాల వివరాలు ఇవి:

రామవరం గ్రామం తు.106 బంగారం రు.810-00, తొర్రూరు రు.200-00 పెద్దమడూరు రు. 2 1-00, చిన్నమడూరు రు. 350-00, కామారెడ్డిగూడెం రు. 201-00, ధర్మాపురం రు. 100-00, కొంపల్లి రు. 68-00, వాసిలాల రు. 50-00, పాఠాల రు. 42-00, మంచి ఉప్పుల రు.49-00, వడ్డెకొత్తపల్లి రు. 37-30.

పంచాయతి సమితి అధికారులు తమ అక్టోబర్ నెల వేతనము నుండి పదిశాతం రక్షణ నిధికై విరాళముగా నొసంగిన రు. 392-90 లును సమితి ఉపాధ్యాయులచే నొసంగబడిన ఒకదిన వేతనము రు. 243-52 లును ఎ.డి.ఓ.చే అధ్యక్షునికి సమర్పించబడినవి కూడా.

సమావేశములో పాల్గొనిన సభ్యులలో దాదాపు 22 మంది సభ్యులు తమకు రాబోవు సిటింగ్ ఫీస్‌ను చైనా దురాక్రమణ అంతమగువరకు రక్షణ నిధికై నొసగుటకు వాగ్దానము చేశారు.

ఈ సందర్భమున 16 వ తేదీవాడు శ్రీయతిరాజారావు అధ్యక్షతన కొడకండ్ల గ్రామమునందు బహిరంగసభ ఏర్పాటుచేయబడెను. ఈసమావేశమునందు శ్రీయుతులు రామాచారి ఐ.స్లీవయ్య (జిల్లాకువెలప్ మెంటుఆఫీసర్) ఎన్. యాదగిరిరావు మొదలగుప్రముఖులు దురాక్రమణదారులను తరిమివేయుటకు ప్రజలు నిర్వర్తించవలసిన బాధ్యతలను ప్రభుత్వమునకు చేయవలసిన సహాయమును వివరించుచు ప్రసంగించారు.

అధ్యక్షులు శ్రీమతి యతిరాజరావు మాట్లాడుతు విజయం మనదేనను విశ్వాసాన్ని వెల్లడించి ఈ సందర్భమున మన దేశప్రజలు బౌద్ధ భావములు మరచి తమ తమ కార్యములయందు నిమగ్నులై అభిజాతారోత్సత్తిని సాధించి తమకు కలిగినదానిలో కొంత భాగము రక్షణనిధికై విరాళముగా నొసంగవలయునని విజ్ఞప్తి చేశారు. ఆవిజ్ఞప్తిని అనుసరించి ఈక్రింది విరాళములు బహిరంగసభలో సమర్పించబడినవి.

పెద్దవంగర గ్రామప్రజలు 324-00 కొడకండ్ల గ్రామప్రజలు 250-00, నర్సింగాపురం గ్రామప్రజలు 50-00.

శ్రీ కె. మధుసూదనరెడ్డి (సర్పంచు) కృతజ్ఞతలు తెలిపిరి.

సైనికునికి మంచిర్యాల కార్మికుల వీడ్కోలు

మంచిర్యాల, నవం 27

మంచిర్యాల ఎ. సి. సి. సిమెంటు ఫ్యాక్టరీలో వాచ్‌మన్‌గాపనిచేస్తున్న మాజీ సైనికుడు శ్రీ గోవిందస్వామి రక్షణశాఖ పిలుపుపై దేశ రక్షణకై వెళ్ళుచున్న సందర్భములో నవంబరు 19వ ఇతనికి మంచిర్యాల ప్రజలు ఘనమైన వీడ్కోలు నిచ్చారు. శ్రీగోవిందస్వామిని ఫ్యాక్టరీ నుండి స్టేషనువరకూ ఊరేగించారు. పలువురుఆకవారు మంగళహారతులిచ్చారు వృద్ధమాతలు ఆలింగనము చేసి ధైర్యసాహసాలు ప్రదర్శించుమని చెప్పారు. స్టేషన్ వద్ద బహిరంగసభ జరుపబడింది. శ్రీ ఎ. రఘురాములు, అర్జున్ రావు, అమిరోద్దీన్ చైనా దురాక్రమణను ఖండించుచు ప్రసంగించారు. 13 వ తేదీన ముల్కల్ల గ్రామములో చైనా ప్రధాని దిష్టిబొమ్మ దహనం చేయబడింది.

చిట్యాల సమితి ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

చిట్యాల, నవంబరు 27

1962-63 సంవత్సరానికి ఎన్నికల నిమిత్తమై నవంబర్ 11వ తేదీన చిట్యాల సమితి ఉపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ పి. రామస్వామి, (ఎస్.యు.టి) అధ్యక్షతన జరిగింది. శ్రీ. సి. రాంచంద్రారెడ్డి నివేదికను సమర్పించారు. అనంతరము కార్యకర్తలుగా యీక్రిందివారెన్నికైనారు:

మొగుళ్ళపల్లి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ. టి. మురళీధరస్వామి. (అధ్యక్షులు) శ్రీ. కె. రాజిరెడ్డి (స. ఉ. మొగుళ్ళపల్లి ఉపాధ్యక్షులు) శ్రీ. పి. రాంచంద్రారెడ్డి (ప్ర. ఉ. చిట్యాల -కార్యదర్శి) శ్రీ. లక్ష్మణ్ దాసు (ప్ర. ఉ. గణిమిళ్ళపల్లి- సంయుక్త కార్యదర్శి) శ్రీ. టి. వెంకటరెడ్డి (ప. ఉ. మొగుళ్ళపల్లి-కోశాధిపతి) సంఘకార్యకలాపాలను సువ్యవస్థితం చేయటానికి యీనిటు స్కూలు హెడ్‌మాస్టర్లుగాకలదనముగా ప్రతి యీనిటునుంచి ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఆర్గనైజరుగా ఎన్నుకోబడినారు.

ఎన్నుకోబడిన సభ్యుల ప్రమాణ స్వీకారము చేసిన తదుపరి చైనావారి దురాక్రమణ అక్రమమైనదని తీర్మానించి మృత్యుముఖాల దర్శించుచు వీరోచితంగా పోరాడుచున్న సైనికులకు భక్త్యంజలి సమర్పించారు.

రక్షణనిధికి విరాళంగా యథోచితంగా తమఆదాయము నుండి తగ్గింపు చేసికొని పంపుటకుసమితి ఉపాధ్యాయులంతా నిశ్చయించుకున్నారు.

హనన్పర్తి సమితి ఉపాధ్యాయ సంఘం

నూతన కార్యవర్గ ఎన్నికలు

హనన్పర్తి, నవం 27

హనన్‌పర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో సమితి ఉపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం నవంబరు 18 న జరిగి ఈదిగువ సదస్సు నిర్వహించిన కార్యకర్తలను ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు: అమృత్ దాసు (ప్ర.ఉ. జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల హనన్‌పర్తి), ఉపాధ్యక్షులు: యాదగిరి (ప్ర. ఉ జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల మల్లంపల్లి), కార్యదర్శి: ఐ. దశరథరామయ్య (ప్ర. ఉ. జూనియర్ బేసిక్ పాఠశాల ముచ్చర్ల), సంయుక్త కార్యదర్శి: అబ్దుల్ రహమాన్ ఖాన్ (ప్ర. ఉ. ప్రాథమిక పాఠశాల గుండ్లసింగారము), కోశాధిపతి: వెంకట నర్సయ్య (స. ఉ. జిల్లా పరిషత్తు హైస్కూల్ హనన్ పర్తి).

అధ్యక్షులు: శ్రీఅమృత్ దాసు ఇప్పటి వరకు దేశరక్షణనిధికి విరాళము రూ.332-14 పంపినట్లు తెలియపరిచారు. ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయుల ద్వారా వచ్చిన విరాళాల వివరాలు ఇవి:

జిల్లా పరిషత్తు హైస్కూల్ హనన్ పర్తి రు. 88-00, ఆత్మకూర్ 57-00, మిడిల్ స్కూల్ మల్లంపల్లి 21-00, కేంద్ర పాఠశాల పెద్దాపురం 40-40. కేంద్ర పాఠశాల వంగపాడ్ 53-64. చింతగట్టు 77-10.

ప్రతిభైస్కూలులో మొదటి గ్రేడ్ హిందీ పండితుడు

ఆంధ్ర ప్రదేశ్ హిందీ ప్రచారక మండలి కార్యవర్గం అభ్యర్థన

గుంటూరు, నవంబరు 27

రాష్ట్ర హిందీప్రచారకమండలి కార్యవర్గసమావేశము తెనాలి హిందీ మహావిద్యాలయములో శ్రీ. టి. హనుమంతరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది

చైనా దురాక్రమణ నిరసిసు ప్రభుత్వానికి అన్ని విధలా తోడ్పడాలని ప్రచారకులను ఒక తీర్మానం ద్వారా కోరారు.

ప్రతి పున్నత పాఠశాలలోనూ కనీసం ఒక మొదటి గ్రేడు హిందీ పండితుని నియామకమును గురించి ఆంధ్ర ప్రభుత్వ విద్యాశాఖ మాన్యులకు, విద్యాశాఖ కార్య దర్శికి, కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖామాన్యులకు వినతి పత్రములను సమర్పించుటకు తీర్మానించారు కూడా.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ, ఆంధ్ర రజత జయంతి సమయములో ఆంధ్ర ప్రదేశ్ హిందీ ప్రచారక సమ్మేళనమును జరుపదలిచారు.

బందరులో జరిగే స్కౌట్ల ర్యాలీ వాయిదా

హైదరాబాదు నవంబరు 27

మచిలీపట్నంలో వచ్చే జనవరి 5వ తేదీ నుంచి 11వ తేదీవరకు జరిగే 4వ పెట్రోల్ ర్యాలీ వాయిదా వేశారు. దేశంలో యేర్పడ్డ అత్యవసరపరిస్థితుల దృష్ట్యా నిరవధికంగా వాయిదా వేయబడ్డట్లు భారత్ స్కౌట్సు, గైడ్స్ రాష్ట్రీయ శాఖ కార్యాలయము నుంచి ఒక ప్రకటన వెలువడింది.

చిత్రసీమ

విపత్కర పరిస్థితి - భారత జాతి కృషి

జాతీయ విపత్కర పరిస్థితి నెదుర్కొనేందుకు భారత జాతి జరుపుతున్న కృషిని వివరించే రెండు చిన్న చలన చిత్రాలను కూడా ఫిల్ము కళాళి యీ నెల 28వ తేదీనవిడుదల చేసింది.

"జరగవలసిన పని" అనే పేరిట విడుదలలైన చలన చిత్రంలో స్వాతంత్ర్యసిద్ధి అనంతరం పారిశ్రామిక రంగంలో భారత దేశం సాధించిన ప్రగతి సమీక్షించబడింది. ప్రస్తుత విపత్కర పరిస్థితి నెదుర్కొనేందుకు వీలుగా అన్ని పరిశ్రమలలోనూ ఉత్పత్తిని పెంపొందించేందుకు యితోధిక కృషి జరపాలని ప్రజలకు విజ్ఞప్తి చేయబడింది.

చైనా దురాక్రమణ దారులతో పోరాటం జరిపేందుకుదేశవ్యాప్తంగా పిన్నల మంచి, పెద్దలమంచి, పేదల నుంచి ధనికులనుంచి నిర్విరామంగా విరాళాలు అందుతూన్న దృశ్యాలతో రెండవ చిత్రం "మీ విరాళ మెంత?" అనే శీర్షిక క్రింద విడుదలైంది.

బొంబాయి ఫిలిం పారిశ్రామికులు, నటీనటులు ఈ నెల 14 వ నవంబరున ప్రధాని నెహ్రూ జన్మదినోత్సవం నాడు బొంబాయిలో కనీవినని బ్రహ్మాండమయిన ఊరేగింపు తీసినారు. ఈ ఊరేగింపు ఉదయముమంచి సూర్యుడు అస్తమించేవరకు దాదాపు 60 శకటాలలో ఒక్కొక్కశకటమునకు పృథ్వీరాజ్‌కపూర్, రాజ్‌కపూర్, దిలీప్ కుమారులు ఊరేగింపునకు నాయకత్వం వహించారు.

ఈఊరేగింపు శివాజి పార్కునుంచి దాదారు, పరేల్, లాల్‌బాగ్ కల్యాణ్ వి, గ్రాంటురోడ్డు లవయినుంచి ఫిలిం ఇండియా క్లబు చేరుకొన్నది.

కాంగ్రెస్ సేవాదళ వాలెంటీర్లు దాదాపు 5 వందలమంది రక్షణనిధి సేకరణ డబ్బాలు పుచ్చుకొని నిధిసేకరించారు. గురుదత్ ఫిల్ముస్తాన్ స్టూడియోవాళ్ళు చక్కని బానాలు తయారు చేశారు. ఈ నిధిలో దాదాపు ఒక లక్ష రూపాయలు జమచేయబడినవని అంచనా.

ప్రతిభాప్రతినిధులతోముచ్చటించుచు శ్రీ దిలీప్ కుమారు చైనామన ఖూనాగడ్డ మంచితరిమి వేసే వరకు ఫిలిం పరిశ్రమలోని వారు రక్షణ నిధికి అన్ని విధముల సహాయము చేయగలరని అన్నారు.

ఈ ఊరేగింపులో పాల్గొనిన ఒక నూతన ఉత్సాహము, జాతీయ చైతన్యం, దేశ భక్తిని పురికొల్పినదని చెప్పక తప్పదు.

దర్శక నిర్మాత మహబూబ్ ఖాన్ దేశ భక్తిని పురికొలుపుటకు రెండు "షార్ట్" చిత్రాలను తయారు చేసినారు. ఇందులోని పాటలు మహమ్మద్ రఫీ (ప్లేబ్యాక్ సింగరు) పాడారు. జావ్ నిస్తార్ అక్తర్, సాహిర్ లు ధియానీలు పాటలు వ్రాశారు. చిత్రంలో దిలీప్ కుమారు రాజేంద్ర కుమార్, రాజ్‌కుమారు, కమల్ జీత్‌లు పాల్గొన్నారు.

శ్రీ. గురుదత్తు కూడా ఒక షార్టు తయారు చేయనున్నారని తెల్పినది. వి. ఆర్. ఫిలింవారు సహీలీ సిపాహి అనే డాక్యుమెంటరీ చిత్రం నిర్మించగలరని తెల్పినది. ఈ ఫిలింను ఫిలిం డివిజన్ వారు దేశము నలుమూలలా ప్రదర్శించగలరు.

మంచి మనసులు

శతదినోత్సవసభలో రక్షణనిధి వసూళ్లు

తాడేపల్లిగూడెంలో మొట్టమొదట సారిగా 100 రోజులు దిగ్విజయంగా ప్రదర్శించబడిన చిత్రం కాబూలీవాలా వారి "మంచిమనసులు" శతదినోత్సవం యీ నెల 18 వ తేదీన జరిగింది. ఈ శతదినోత్సవంలో దర్శక నిర్మాతలు, నటీ నటులు పాల్గొన్నారు. ఈ సభకు వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ బలరామారెడ్డి అధ్యక్షత వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ అల్లూరి శాపీనీసు బహుమతి ప్రదానం చేశారు. ఈ చిత్ర నిర్మాత, దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు మాట్లాడుతూ యీ చిత్రమును 100 రోజులు ప్రదర్శించిన ప్రశాంతటాకీస్ వారికి ఒక నెల బోనస్ ఇవ్వబడునని తెలియజేశారు. అంతేకాక యీ నెల 19 వ తేదీనుండి చిత్రమును ప్రదర్శించినంతకాలము యీ కేంద్రములో నిర్మాతలకు వచ్చు ఆదాయమును జాతీయ రక్షణనిధికి సమర్పించబడునని వాగ్దానం చేశారు. శ్రీ అక్కినేని నాగేశ్వరరావు దేశ రక్షణకు తాము (కళాకారులంతా) ముందంజ వేసి, శక్తి సంపదలను విని యోగపరచగలమని తెలియజేశారు. ఆ తరువాత శ్రీమతి సావిత్రి తరుపు బహుమతిగా ఇచ్చిన బంగారు పతకమును ఆ సభలోనే వేలము వేయగా ఆ బహుమతిని శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు (ఎం. ఎల్. ఎ.) రు 1.113/—లకు కొన్నారు. ఈ రు 1.113/—లు, ఆ బంగారు పతకమును జాతీయ రక్షణనిధికిగాను మంత్రికి అందజేయబడినవి. చాలామంది ఆహ్వానితులు జాతీయ రక్షణ నిధికిగాను ధన రూపంగాను, బంగారం రూపంగాను విరాళాలనిచ్చారు.

సోవియటు చిత్రకారుని గురించి

చలన చిత్రం

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన సోవియట్ కీర్తిశేషుడు చిత్రకారుడు సెమ్యన్ యుయి కోవి గురించి ఒక వర్ణ చిత్రం తయారు చేయబడింది. 60 సంవత్సరాల వయస్సుగల యీ చిత్రకారుని చిత్రాలు ప్రపంచ మంతటా 85 మ్యూజియంలలో ప్రదర్శింపబడుతున్నాయి. ఈయన జన్మదినోత్సవం సందర్భంగా యీ చలనచిత్రం తయారు చేయబడింది.

తన వృషభనాత్మక కృషి నంతటినీ అంతర్జాతీయ మైత్రి కోసం అంకితం చేసిన యీ చిత్రకారుని జీవితం యీ చలనచిత్రంలో చూపబడింది. "భారతీయ కుటుంబం" "భారతీయ సామాన్య మానవుడు". "ఆఫ్రికా మాత" అన్న యీయన చిత్రాల్లో అంతర్జాతీయ మైత్రీభావం ఉట్టి పడుతూవుంటుంది.

సెమ్యన్ యుయికోవ్ సోవియట్ ప్రముఖ చిత్రకారుల్లో ఒకరుగా పరిగణింపబడుతున్నారు. ఇటలీ, బల్గేరియా, ఫ్రాన్సు, బెల్జియం మొదలైన అనేక దేశాల్లో యీయన పర్యటించారు. ప్రభుత్వ పట్లా, తన రిపబ్లిక్ ప్రజల పట్లా అపారమైన ప్రేమగల యీ చిత్రకారుడు ప్రతి చేసనిలో తన స్వదేశం చేరుకుంటారు.

బంగారు బాండులలో ప్రజల పెట్టుబడి

ఈ నెల 28 వ తేదీన దేశ వ్యాప్తంగా విడుదలైన భారత వార్తా చిత్రంలో 15 పళ్ళ బంగారం బాండులలో ప్రజలు పెట్టుబడి పెడుతున్న దృశ్యాలూ, బొంబాయిలో ఫిల్ము నటీనట బృందం ఊరేగింపుజరుపుతూ, జాతీయ రక్షణ నిధికి విరాళాలు వసూలుచేసిన దృశ్యాలూ వున్నాయి. న్యూఢిల్లీలో పార్లమెంటు అత్యవసర సమావేశం, నవంబరు 14న జరిగిన శాంతిదినోత్సవం, నైవ్రస్ అధ్యక్షులు, ఆర్బిషప్ మకారియోస్ తెంగుళూరు, తిరువనంతపురాలను సందర్శించడం- వీటి కాలాలుకు దృశ్యాలను కూడా యిందులో చేర్చారు.

స్ట్రెప్టో మైసిన్‌పై డాక్యుమెంటరీ

"ప్రాణరక్షణ" అనే పేరిట స్ట్రెప్టో మైసిన్‌పై ఫిల్ము కళాళి ఒక డాక్యుమెంటరీని నిర్మించి యీ నెల 23వ తేదీన దేశ వ్యాప్తంగా విడుదల చేసింది.

పింప్రీలోని హిందూస్తాన్ యాంటిబయాటిక్స్ ఫ్యాక్టరీ స్ట్రెప్టోమైసిన్ ఫ్యాక్టరీని నెలకొల్పడం, యీ మందు ఉత్పత్తి విధానం—యీ డాక్యుమెంటరీలో సమగ్రంగా వివరించబడ్డాయి.

పంచాయతీ సభ్యుల పదవీకాలం పొడిగింపు

హైద్రాబాద్, నవం 27

ఈ సంవత్సరం డిసెంబరు 31వ తేదీతో పూర్తవుతున్న ఆంధ్రలోని అన్ని పంచాయతీసభ్యుల పదవీకాలాన్ని 1963 డిసెంబరు 31వ తేదీవరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

తెలంగాణాలోని అన్ని గ్రామ పంచాయతీల పదవీకాలం యీ సంవత్సరం డిసెంబరు 31వ తేదీతో పూర్తవుతుంది. ఆ పదవీకాలాన్ని 1963 డిసెంబరు 31వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలో కలెక్టర్లందరికి ఆదేశాలిచ్చింది.



ఉస్మానియా మెడికల్ కాలేజీలో బయోకెమిస్ట్రీ బోధించే విజిటింగ్ ప్రొఫెసరు డాక్టర్ ఆలన్ జి. పి. వైట్ ఒక పి. హెచ్. డి. విద్యార్థి చేస్తున్న ప్రయోగాన్ని పరిశీలిస్తున్నారు.

గోలకొండ గ్రంథాలయము

'ప్లేటో ఆదర్శరాజ్యం'

ఒక దేశ ప్రయోజనాల భద్రతకు, సర్వతోముఖాభివృద్ధికి పీఠవేసే వ్యవస్థేరాజ్యం. రాజ్యాలు వాని పరిపాలనా రీతులు భిన్నములు. ఆధునిక రాజ్య వ్యవస్థలకు మూలమైన పాశ్చాత్య రాజకీయ సిద్ధాంతాలను, సంస్కృతిని గ్రహించాలంటే ప్లేటో రచించినట్టి "ఆదర్శ రాజ్యం" లాంటి గ్రంథాల పఠనం అవసరం.

ప్లేటో ఈకాలంనాటి వాడుకాడు. క్రీస్తుపూర్వం 427 లో ఏథెన్సు నగరములో జన్మించి అనేక విశ్వవిద్యాలయాన్ని వెలకొల్పి 20 సంవత్సరాల పాటు వివిధ శాస్త్రాలను రాజకీయ సిద్ధాంతాలను బోధించాడు. ఈతను సోక్రటీస్ శిష్యుడై తత్వజ్ఞానంలో పెరిగి విఖ్యాతమైనవాడు అరిస్టాటిల్. ప్లేటో రచనలు పాశ్చాత్యులకు ఉపనిషత్తులా మౌలికమైనవి. నేటి ప్రజాస్వామికసిద్ధాంతాలకు మూలంకూడాలు గూడా ప్లేటో అనన్యప్రతిభాశాలిఅన్ని శాస్త్రాలను క్షుణ్ణంగావదివి, మథించి జీర్ణించుకొని పరాకాష్ఠను పొందాడు. ఈతని రచనల్లోగల విశేషం అవి పాఠకునికి విసుగు జనింపని విధంగా సంభాషణల రూపంలో ఉంటాయి. వివిధ వాదాలను సిద్ధాంతాలను ప్రతిపాదించడం వానిపై విమర్శలను ఖండనలను జరుపడం ఉంటుంది. వానిపై ఒక నిర్ణయానికి, అభిప్రాయానికి రావలసినవాడు పాఠకుడే. ఈవిధముగా ఇతని రచనలు పాఠకుల ఆలోచనాశక్తికి మెరుగులు దిద్దుతాయి; పఠితలజ్ఞానము విజ్ఞానపరిధిని విస్తరించుతాయి.

జీవితాన్ని గూర్చి చర్చిస్తూ ప్లేటో వార్ధక్యంలో రాగద్వేషాలు ఉడిగి పోతేయనిశాంతిస్వాతంత్ర్యాలుపాదుకుంటాయని సుస్వభావాలు అలవడుతాయని అంటాడు. మృత్యువు సమీపిస్తున్నకొద్దీ భయము ఆందోళన మనస్సును ఆవరించుకుంటాయని అనుమానాలు ఆందోళనలు ముమ్మరంగా ఆవరిస్తాయని మానవుడు తాను జీవిత కాలంలో చేసిన పనుల జేరీజు వేసుకుంటాడని చెప్పుతాడు. ఈ విధంగా వార్ధక్యం మృత్యువును గూర్చి వర్ణిస్తూ పోతాడు. వ్యాయామాన్ని గూర్చిమిత్రులకు ఉపకారం శత్రువులకు అపకారం చేసే కళ అని అంటాడు ఒకచోట. మానవుడు తాను మంచివారనుకున్నవారిని ప్రేమిస్తాడని చెడ్డవారిని ద్వేషిస్తాడని ఇది నైజమని అంటాడు.

ప్లేటో ఈ గ్రంథంలో న్యాయం అంటే ఏమిటి ధర్మంఅంటే ఏమిటి రాజ్యంయొక్క స్వరూపం దాని అంశాలు ఆదర్శ రాజ్యానికి సాధారణ రాజ్యానికిగల తేడా చర్చిస్తాడు. మానవుడు స్వయం సంపూర్ణుడు కాడు. మన అందరికి ఎన్నో అవసరాలు వాంఛలు ఉంటవి మానవజాతి అవసరాల బట్టే రాజ్యం ఏర్పడుతుంది. రాజ్యావతరణకు కారణం ఇదేనని చెప్పుతాడు. వివిధ వృత్తులు వారిలో నిపుణతను పెంపొందించడం, దేశరక్షణ అవసరాలు, విద్యావిధానం, పరిపాలకుని లక్షణాలగూర్చి విపరంగా చర్చిస్తాడు.

రాజ్యపాలకుని ఎన్నుకోవడానికి ఏంచేయాలో చెప్పుతూ ప్లేటో వివిధ రీతులపరీక్షించాలంటాడు. "గుర్రాన్ని తెచ్చుకున్నకొద్దీ తేలికి పరీక్షించడానికి సంకులన్నవి పొడమేటోటికి కొనిపోవాలి. అలాగే యువకుల గూడా భయానక ఘట్టాలలోనికి తీసుకెళ్లాలి. మభాలుకల్పించాలి. అగ్నిలో వేసి బంగారాన్ని పరీక్షించినదానికంటే మిన్నగా పరీక్షించాలి. సర్వమోహాలకు అతీతులు కావాలి. పరాక్రమశాలి స్వభావులుగాఉంటారో లేదో చూడాలి. వ్యక్తికి సమాజానికి పరమప్రయోజన కారిగా పరుసభావాన్ని ఏపరిస్థితుల్లోను కోల్పోక ఉంటారో లేదో తెలుసుకోవాలి. బాల్య యవ్వన కౌమార దశలనన్నింటిని పరీక్షించి వీనిలో నెగ్గినవానినే రాజ్యపాలకునిగా రక్షకునిగా చేయాలి"అని చెప్పుతాడు. ప్రజల అభిప్రాయాలకుభావాలకు ఎలాకంట్రోల్ చేయాలో సూచిస్తాడు.

ఈ ఆదర్శ రాజ్యంలో మొత్తం పదిప్రకరణాలున్నాయి. దాదాపు480 పేజీల బృహద్గ్రంథమిది. దీని లో ప్లేటో పెల్లడించిన అన్ని అభిప్రాయాలు ప్రతిపాదించిన సిద్ధాంతాలు ఈకాలానికి పూర్తిగా పరిపడకపోవచ్చు. అవి అన్నీ మనకు నచ్చకపోవచ్చు. ఐనా 24 వందల ఏండ్ల క్రితం ప్లేటో ఈనాటి పాఠకుని ఊహించి ఇప్పటికి పనికిరాగల మంచిజ్ఞానాన్ని ఆలోచనాశక్తికి పదునుపెట్టగల రచనల చేశాడంటే సామాన్యమైన విషయంగాదు. ఆంగ్లంలోగల బెంజమిన్ జోవెట్ అనువాదానికి తెలుగు సేత శ్రీ జి.వి. కృష్ణారావుగారిది. సాహిత్య అకాడమీ వజ్రాన సాహితీ కేంద్రం తెలివారు ప్రచురించిన ఈగ్రంథం వెల పది రూపాయలు.

సంఘ జీవులు (నవల:—)

రచన:- ఇనుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి వెల రు. 3-25 విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ.

నేటి సంఘంలో గ్రామ రాజకీయాలు నడిచేతీరు. వివిధ ముఠాలు పార్టీలు గ్రామజీవితంపై వేసే ప్రభావము పంచాయతీల ఎన్నికల ముందలగు ప్రస్తుతాంశాల తీరుకొని అతి హృదయంగముగా శ్రీశాస్త్రిగారు ఈ నవలను అల్లారు. శ్రీధర్ అనే యువకుడు కళాశాల విద్యను పూర్తి చేసుకొని తన గ్రామాన్ని మరమత్ చేద్దామనుకుంటాడు వసంత ఊరని చెల్లెలు, అన్న వలెనే ఆధునిక భావాలు కలది. ఈ రెండు పాత్రలు ఈ నవలలో ప్రధానమైనవి. ఆతర్వాత గ్రామ పెద్దలు నాంచారయ్య రంగనాయకులు గ్రామ రాజకీయాలను నడిపేతీరు, ఎన్నికల ప్రచార ధోరణులు, పోటీలో గెలవడానికి చేసే ఎత్తులు నవలను చదివే ప్రతిఒక్కరిని ఆకర్షించి నేటి గ్రామాలలో ప్రజా జీవితం ఏవిధంగా ఉన్నదో గ్రహించడానికి తోడ్పడుతాయి. ఈ నవలను చదువుతుంటే ఒక విషయం స్ఫురిస్తుంది. అదే శ్రీశాస్త్రిగారు రాజకీయాలలోకి గ్రామీణ సంఘ జీవులు (నవల:—) గడించిన ప్రత్యక్షఅనుభవాన్ని గీలింపాంగ్ లో 25 వ తేదీనుండి సుస్పష్టంగా రాశారని అంటే నవల్లర్తిగా బ్లాక్ కౌంట్ అమలు జరుగు సంఘ పరిస్థితులకు దర్పణంగా ఉంది. ఇది ఏ వధికముగా సాగులము వాయగలిగారని అనడం తెలుస్తున్నది.

యోక్తి కాదు.

మానవునికిగల మతిమరుపు గూడా వరకే అమలు జరుపబడింది. ఒకళక్తే. అదిశ్రేష్ఠమైనదే కాదు. ఆ లోకూడా బ్లాక్ కౌంట్ పర్యావిషయాలు ఎల్లకాలం జ్ఞాపకంఉండవు పాఠకులకు తెలిసి కే. పరిచలనివస్తే ఒక్కొక్కరిజీవితాలు పుస్తకాల్లోని కర్పియా. నత్ లోకూడా బ్లా కు

దుర్భరాలు కాకమానవు. గతించిన విషయాల మరచిపోవడం ముందుకు గూర్చి ఆలోచించడం పోయిగా ఉంటే కన్నా ఏదోఒకవని చేయడం మంచిది కదా? ఆ లో చిస్తున్నకొద్దీ జీవితాలు వచ్చి వస్తే పనికిమాలిన అందులో సాధకబాధకాలు పరిణితి తెలిసివస్తుంది. జీవితమనేది నిరంతర ప్రయాణం. దీనిలో ఎన్నో మజిలీలు ఉంటాయి. ఈ ప్రపంచం ఏ క్షణం పోయినా ఆగదని ఎన్నో ఆదర్శ ఆలోచనలు పెట్టుకున్నా వానిని ఆచరణలోకానికి కృషి చేయడంలోనే మాధుర్యమో లేక లేదో అర్థమవుతుంది. శ్రీశాస్త్రిగారు ఈనవలలో అంతంగా సందేశాన్ని ఇచ్చారు. అలో ఉండే ఆదర్శాలు అంతరప్రత్యక్ష జీవితంలో ఎలామారుతాయో ఎట్టి ఫలితాలనేటి సంఘం కుంటున్నారో ఈ నవల చూపుతున్నది.

ప్రాణము నిచ్చెన [illegible] రచన గంగినేని వెంకటేశ్వర్లు

ఉత్తర ప్రత్యుత్తరాలు వడచిన నవలి ఇది. జీవితంలో ఆశయాలు సామాజిక భావనకం, కొత్తగా జీవితాన్ని అడుగుపెట్టేవారు యువకులైర్థులు. వాళ్ళలో కొత్తెలు వేస్తుంటే మనస్సు తీయకం టుంటే వాళ్ళముందు గోతులు అడుగడుగునా అగుపడుతుంటాయి. జీవితాన్ని పాములు నిచ్చెనలు గల పాలా పోలుస్తూ విద్యార్థి రెండు హృదయాలను వాని మిత్రులు బంధువులాం ప్రచురయిత ఈ నవలలో చిరమణమూర్తి - స్వరాజ్యం ప్రణయంగా మారి గాఢంగా కొనడం, స్వరాజ్యం అక్క సి చెడిపోయిన జీవితం చెల్లెలి తిరిగి పాడుకొనడం శాలేలోని అనుభవాలు విద్యార్థుయాల వర్ణించడంలోను ముల్లోనైనా పాఠకులకు విగని విధంగా నవలను వడప ఈనవలా రచయిత "గం

రాజ్యసభనుండి శ్రీ చ్యవన్ ఎన్నిక

అవకాశం కల్పిస్తూ శ్రీ వినాయక్ రావు పాటిల్ రాజీనామా

హైదరాబాద్, నవం 27

భారత రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ రాజ్యసభనుండి ఎన్నుకోబడ్డానికి వీలుగా తన సభ్యత్వానికి రాజీనామానిస్తూ శ్రీ వి. వి. రావు పాటిల్ రాజ్యసభాధ్యక్షునికి లేఖ పంపారు.

శ్రీ చ్యవన్ పార్లమెంటు సభ్యులు కాకుండానట్టి మంత్రి పదవి నిర్వహించడానికి యీ ఎన్నిక అవసరం.

పంజాబ్ వసూళ్ళు తొన్నర కోట్లు

ఇప్పటికి అన్ని రాష్ట్రాలకన్న అధికంగా అగ్రస్థానం

చండీగఢ్, నవం 27

జాతీయ రక్షణ నిధికి అన్ని రాష్ట్రాలనుండికన్న అధికంగా పంజాబ్ రాష్ట్రంలో వసూళ్ళు చేకూరినట్లు తెలుస్తున్నది.

ఇప్పటికి పంజాబ్ లో రక్షణనిధి వసూళ్ళు మూడు కోట్లు 54 లక్షల 44 వేల 9 వందల 59 రూపాయలని గవర్నరు ఒక ప్రకటనలో తెలుపబడింది.

6వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

తమిళ్ - హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

ప్యారడైజ్ - సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30

—ఉత్తేజపు యారిలిజ్.

నేడే చూడండి

విజయా వారి సమర్పణ:

'కైలాస పతి'

శా: సుమిత్ర, శివన్, విటన్ కుమార్.

దిల్ షాద్ - హైదరాబాద్ ఆటలు: 2-30, 6-30, 9-30

అలంకార్ - సికింద్రాబాద్ ఆటలు: 6-30, 9-30

నూతన పిక్చర్స్ విడుదల

నేటి రాత్రి

వినోదావారి:

దేవదాస్

(కొత్తబాణీ) (తెలుగు)

శా: నాగేశ్వరరావు సావిత్రి, కె. వి. ఆర్. నాగేశ్వరరావు అతిథి, పేటేటి.

సాగర్ - హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30.

—ఉదయ శ్రీ విడుదల.

5వ సంయుక్త వారం

అలంకార్ చిత్రి వారి:

ఏకైక వీరుడు (తెలుగు)

శా: అంజలీదేవి, పద్మిని, ఎమ్. జి. రామచంద్రన్.

కిరణ్ (హైదరాబాద్) రాహుత్ (ముషీరాబాద్)

ఆటలు:- 6-30, 9-30.

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

నేడే చూడండి నేడే చూడండి

విక్రమ్ ప్రొడక్షన్స్:

ఆశాజీవులు

శా: రమణమూర్తి, శేషగిరి, రమణారెడ్డి, రాజశ్రీ, గిరిజ.

దర్శకత్వం: బి. ఎస్. రంగా సంగీతం: విశ్వనాథం & రామమూర్తి

దీపక్ - హైదరాబాద్ ఆటలు: 6-00, 9-30.

రాజేశ్వర్ - సికింద్రాబాద్ ఆటలు: 6-00, 9-30

మరియు శ్రీనివాస్ - వరంగల్.

—నవయుగ.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

నవంబర్ 29 గురువారం

ఉ: 6-30 సుప్రభాత, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 సంగీత పరిచయకార్యక్రమము, 7-45 బి.ఎస్.విశ్వాస్, నజీమ్ పైయాత్ ఖాన్, అంజలీమిశ్రా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు. 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 శాస్త్రీయకార్యక్రమము, స్త్రీల సంక్షేమ కేంద్రాలు, రూపకము, విజ్ఞానవిధి సినిమా, 1-00 స్త్రీలకు (ఉర్దూ), 1-30 లలితసంగీత్: విజులా పద్మనాభన్, 1-45 విరామ సంగీతం. 1-50 తె-వా. 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాఠీ లోకగీతాలు. 7-30 రాష్ట్రీయానవేదిక: సహకారోద్యమము - రైతు సంక్షేమము వర్ష. 7-45 రాగం. తానం, పల్లవి. 8-30 ఢిల్లీ నుండి తెలే, 8-40 విరామ సంగీతము, 8-45 కమలాబాయ్‌పోత్‌దార్: భజన్, 8-55 పార్లమెంటులో నేడు, 9-00 అం-వా, 9-15 ఉ-వా. 9-30 అఖిల భారత నాటక కార్యక్రమము, లోరీదాస్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

48.03 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 నియత విద్యాసుడు: వీణ, 12-30 హైదరాబాదు ఎ వలె, 1-00 వరూర్ మందరం అయ్యర్, ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్ : వయొలిన్ 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, వరూర్ మందరం అయ్యర్: ఎమ్.ఎస్ గోపాలకృష్ణన్ : వయొలిన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 అం-వా. 9-15 లలిత్ సంగీత్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 చావలి కృష్ణమూర్తి, 8-00 అం-వా, 8-45 హిం-వా, 8-30 షేక్ చిన మౌలా సాహెబ్ : నాదస్వరం, 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు, పగటాల చరిత్ర: హైదరాబాద్ , ప్రసంగము ఎస్. వెంకటరామయ్య, బృందగానము. మతప్రసక్తులు: జీవన్ ప్రసంగము డా: ఎస్. అనంతం, 13-10 గానమధ, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 షేక్ చినమౌలాసాహెబ్: నాదస్వరం. 1-30 లలిత సంగీతం - ఎస్.వి. గోపాలదాస్యులు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, కమల నయనా, వెంకటాద్రిస్వామి కీర్తన, పల్లెలో రచనా సౌకర్యాలు, గ్రామ ప్రసంగము, తె. నాగేశ్వరరావు భాగవతం - పురాణము, ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము. ఫిల్మ్ గీతము. విశేషాలేమిటి? చేయుగల చిన్నపాటు. 7-30 ప్రసంగం. 7-45 రాగం తానం, పల్లవి. 8-30 రేడియో సూపర్ హిట్, 8-40 లలిత సంగీతం, 8-55 పార్లమెంటులో నేడు 9-00 [illegible] 9-15 ఫిల్మ్ సంగీతము, [illegible] మము. జోగిదాస్ (తెలుగు) గుణ [illegible] మూలం: బి. ఎ. మేహతా, 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

నటులు, రచయితలు, సంగీత విద్వాంసుల చేదోడు

ప్రధాన మంత్రి పిలుపుపై రక్షణకృషికి ఫిల్ము ప్రపంచముందంజ

న్యూఢిల్లీ, నవం 27

మాతృదేశ సంరక్షణకు సహాయపడాలని ప్రధానమంత్రి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఫిల్ము కళాకారులు, నటులు, రచయితలు, సంగీత విద్వాంసులు, అనేకమంది ఉత్సాహముతో ముందుకువచ్చి వగదురూపములోనూ, బంగారం రూపములోనూ విరాళాలు యిస్తున్నారు.

ఒకవైపుకు సైన్యంలో చేరుతానని ప్రకటించారు; నటీమణులు పరిహద్దులను రక్షిస్తున్న మన జవానుల కోసం ఉన్ని స్వెట్టర్లు అల్లుతున్నారు. జాతీయ భావ ప్రేరణకు ప్రత్యేక సంగీత రచనలు చేస్తున్నారు. డబ్బు, బంగారము రక్షణనిధికి ధారా వాహికంగా వస్తున్నాయి.

జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించగానే ఫిల్ము రచయితలు సమావేశమై పాటలు వ్రాసేవారు తమకు ఒకపాటకువచ్చే ప్రతిఫలాన్ని రక్షణ నిధికి సమర్పించాలని తీర్మానించారు. ఫిల్ము రచయితలు తమకు ప్రస్తుతంగల కంట్రాక్టులలో ఒక కంట్రాక్టు మొత్తంలో 10వ వంతు రక్షణనిధికి సమర్పిస్తారు.

బైవారు రాష్ట్ర మండ దారులను తరిమి వేయడానికి భారత ప్రజల పవిత్రదీక్షను గురించి పాట్టు ఫిల్ములు తయారుచేయడానికి డైరెక్టర్ శాంతారాం తమ స్వచ్ఛంద సేవకు సంసిద్ధతను ప్రకటించారు. రక్షణనిధికిధనసేకరణకు గోపీకృష్ణ అనేక నృత్య ప్రదర్శనలిచ్చారు. దేశభక్తి గీతాల గ్రామ ఫోను రికార్డులు తయారు చేయడానికి రచయితలు, సంగీతదర్శకులు, సేవ్యగాయకులు, నటీనటులు తమ్మవ్వారు. భారత చలనచిత్ర నిర్మాతల సంఘం, డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాతల సంఘము డాక్యుమెంటరీ చిత్రాలను తయారు చేయడానికి ముందుకు వచ్చారు. నవంబర్ 14న, ప్రధాన మంత్రి జన్మదినోత్సవ సందర్భంలో నిధిసేకరణకు ఫిల్ము కళాకారులు లొంబాయి నగరములో పెద్ద ఉత్సవం జరిపారు. ఆనందదర్శములో నాటకములు, కార్నివోట్లు, ఆకర్షణలను ప్రజలు వారికి సమర్పించారు.

ఫిల్ము కళాకారుల ఉత్సవంలో 20 మైళ్ళదూరంసాగింది. ఒకవీధిముందర నిలబడ్డఅంధభిక్షుకుడు జాతీయగీతం పాడుతున్న దానిలో కొంతవిరాళంగా ఇచ్చేసరికి అక్కడ వారి హృదయాలు ఆనంద పారవశ్యంలో ప్రవహించాయి. ఆ ఉత్సవంలో వెంట 20 మోటారు ట్రక్కులున్నాయి. "హిందుస్థాన్ జిందాబాద్" అని నినాదిస్తూ ఉత్సవంలో వెంట నడిచిన ఒక్క ట్రక్కు, ఒక్కొక్క ట్రక్కుకూ ఒక వయోవృద్ధ చొప్పున విరాళమిచ్చింది.

ఫిల్ము నటులు వ్యక్తిగతంగా కూడ జాతీయ రక్షణనిధికి విరాళాలు ప్రకటించారు.

దిలీప్‌కుమార్, రాజ్ కపూర్ లు వాయవ్యశ్యామగల ఫిల్ము నటుల సంఘం ఒకలోటరీపాసులు విరాళం యివ్వడానికి నిర్ణయించింది. దేవానంద్ రూ. 20 వేలు యిచ్చారు. లొంబాయి కళాకారులనుంచి కనీసం రూ.5 లక్షలు సేకరిస్తామని రాజకపూర్ తెలియచేశారు.

ఫిల్ములకు మినహాయింపు యితరశాస్త్రీయ భక్తి గీతాలు, యుద్ధ గీతాల రికార్డులు డాక్యుమెంటరీలలో చేర్చే విషయములో సేవ్యగాయకులు రాయల్టీలోరకుండా వుండడానికి నిర్ణయించారు.

నవంబర్ 1వ తేదీనుంచి అత్యవసర పరిస్థితి తొలగే వరకూ ఫిల్ముల ద్వారా తమకువచ్చే ఆదాయములో నాలుగోవంతు విరాళంగా యిస్తానని మజాగ్రను ఫిల్ము నటుడు శ్రీ యం. జి. రామచంద్రన్ ప్రకటించారు.

ఈస్ట్రన్ ఇండియన్ మోషన్ పిక్చర్సు అసోసియేషను పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా, త్రిపురాలలోని అన్ని సినిమాహాళ్ళ శాఖలు ఒకరోజు అమ్ముడైన విరాళంగా యిస్తామని ప్రకటించారు.

మద్రాసులో ఫిల్ము నటి సావిత్రి దక్షిణభారత చలనచిత్ర పరిశ్రమల తరపున రూ. 2వేల విలువగల చెక్కులు, నగదు, నవధాన్యాలు, బంగారు ఆభరణాలు తొలిమొత్తంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించింది. కలకత్తాలో కన్నన్ దేవి రాష్ట్రముఖ్యమంత్రికి తన బంగారుగాజులను సమర్పించింది. ప్రముఖ బెంగాలీ ఫిల్ము నటీనటులు కూడ విరాళాలిచ్చారు.

బొంబాయిలోని ఇండియన్ మోషన్ పిక్చర్స్ అసోసియేషను యిప్పటికే యీ. 8న్నర లక్షలు. పదివేల రూపాయల బంగారం సమర్పించారు.

సరిహద్దు గ్రామాల ప్రజలకు తుపాకి కాల్పుల అభ్యాసం

న్యూఢిల్లీ, నవం 27

స్థానికప్రజలకు తుపాకి కాల్పుల అభ్యాసం యవ్వవలసిందిగా సరిహద్దు ప్రాంతాలలోని పోలీసు స్టేషన్‌ల అధికారులకు ఆదేశాలివ్వబడ్డాయని తెలుస్తున్నది.

సమాజవికాసాభివృద్ధి ప్రాజెక్టు అధికారుల సహాయముతో గ్రామ, బ్లాకు స్థాయిలలో రక్షణసమితులు ఏర్పాటు అయ్యాయి.

అమెరికా, బ్రిటన్‌లపై చైనా విదేశాంగమంత్రి దుమ్మెత్తిపోత

ఇండియాకు ఆయుధ సహాయం చేస్తున్నారని అక్కసు

పెకింగ్, నవంబర్ 27

అమెరికా, బ్రిటన్‌లు భారత దేశానికి ఆయుధ సహాయం చేస్తున్నందుకు చైనా విదేశాంగమంత్రి చెన్ యీ గత రాత్రి విమర్శించాడు.

గత రాత్రి పెకింగ్ హోటల్‌లో నేపాల్ సందర్శక రాయబారి శ్రీ హృషీకేశ్ పాండేగౌరవార్థం జరుపబడిన విందు సందర్భంగా మాట్లాడుతూ చెన్ యీ బ్రిటన్‌ను కొంత విమర్శించి కొంత అభినందించాడుగాని అమెరికా పట్ల చిన్నంతెత్తుయినా అభినందన పలుకు రాలేదు.

శ్రీ హృషీకేశ్ సాగతకుక్రవారం నుండి యిక్కడ ప్రభుత్వాతిథిగా ఉన్నారు

చైనా యుద్ధవిరమణను బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ ఆహ్వానించినందుకు చెన్ యీ అభినందించాడన్న మాట తిరిగి ఇండియాకు ఆయుధ సహాయం చేస్తున్నందుకు దుమ్మెత్తిపోశాడు.

అమెరికామాత్రం చైనా-ఇండియా వివాదాన్ని విస్తృత వివాదంగా మార్చేందుకు సాయపడ్డట్లు పాటు పడడమే కాక అమెరికా పలపరాజ్య విధానంకిందకు ఇండియాను దిగలాగుతున్నదని చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ వాపోయాడు.

ఈ విందుకు నేపాల్, చైనా విశేషులు, విదేశీ విశేషులు మాత్రమే రావింపబడ్డారు. శ్రీ హృషీకేశ్ పాండే నేడు బయలుదేరి చైనా రాష్ట్రాలు పర్యటనకు వెళ్ళాడు.

హృషీకేశ్ పాండేకు చైనా-ఇండియా వివాద మధ్యవర్తిత్వానికి యేమీ సంబంధం లేదని అభిజ్ఞవర్గాలు తెలిపాయి.

శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణ అరెస్టు

హైదరాబాద్, నవం 27

రాష్ట్రీకరణ వ్యతిరేక శాసనసభ్యుడు శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణను పోలీసులు దేశ భద్రత దృష్ట్యా నిన్న గుంటూరులో అరెస్టు చేశారని తెలుస్తున్నది.

ఇలాగా రాష్ట్రంలో చైనావాళ్ళు లేవ [illegible] మూడవనిర్దుల అరెస్టుల [illegible] 28 [illegible] ఉంది.

గ్యాటమాలాలో 800 మంది అరెస్టు

గ్యాటమాలానిటీ, నవం 27

ఆదివారం నాడు గ్యాటమాలాలో జరిగిన విఫల విప్లవ [illegible] నిన్న 800 మంది అరెస్టయినట్లు ప్రకటించబడింది. వీరంతా సైనికన్యాయస్థానంలో విచారింపబడుతారట.

ఆర్. టి. సి. పూర్తికాల అధ్యక్షుడుగా కటారి

డిసెంబరు 2 నుండి అదనపు బాధ్యతల నుండి శ్రీ పాయ్ విరమణ

హైదరాబాద్, నవం 27

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్‌కు పూర్తికాల అధ్యక్షుడుగా వైస్ అడ్మిరల్ ఆర్.డి. కటారి నియమింపబడ్డారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పాయ్ ఆర్.టి.సి. అధ్యక్ష బాధ్యతలుకూడా నిర్వహిస్తున్నారు. ఈ అధ్యక్షబాధ్యతలనుండి శ్రీ ఎం.వి. పాయ్ యిప్పుడు వైదొలిగారు.

వైస్ అడ్మిరల్ కటారి నియామకం రెండేళ్లపాటు అమలులో ఉంటుంది. ఆయన డిసెంబర్ 2 నయీ పదవి స్వీకరిస్తారు ఈ నియామకం రాష్ట్రప్రభుత్వంకల పూర్తికాల ఉపాధ్యక్ష పదవిని రద్దుపరుస్తారని తెలుస్తున్నది. ఈ ఉపాధ్యక్షుపదవిలో ఇప్పుడు శ్రీ ఎన్. భగవాన్ దాస్ ఉంటున్నారు. ఆర్.టి.సి. నుండి వైదొలగిన తర్వాత శ్రీ భగవాన్ దాస్ను పరిశ్రమలశాఖ కార్యదర్శిగా నియమిస్తారని అనుకుంటున్నారు.

కర్నూలు జిల్లాలో రూట్ల జాతీయకరణ

కర్నూలు జిల్లాలో ఐస్సురూట్ల జాతీయకరణం 1963 ఏప్రిల్ 1నుండి చేపట్టబడుతుందని నేడు కార్మిక రవాణాశాఖమంత్రి శ్రీ బి.వి.గురుమూర్తి నేడుతెలియజేశారు. కాగా ఆర్.టి.సి. నిర్వహణలోకి వచ్చే వాల్పన జిల్లా కర్నూలు అవుతుంది. కర్నూలు జిల్లా రూట్ల జాతీయకరణకై 2 కోట్లుఖర్చవుతుంది. 240 శకటాలు కావాలి. మొదట్లో సగం జిల్లాలోనే జాతీయకరణ అమలుపరిచి 120 బస్సులు నడుపుతారనీ తర్వాత అక్టోబరులో మిగతా సగంజిల్లా చేపట్టగలరనీ మంత్రి తెలిపారు. జాతీయం చేయబడే రూట్లను త్వరలోనే ప్రకటిస్తారట.

నెహ్రూ పటానికి వేసిన పూలహారం వెల రు.74

కొల్లాపూర్‌లో రక్షణ నిధి సేకరణ

కొల్లాపూర్, నవం 27

నవంబర్ 14న జేదీన నెహ్రూ జన్మదిన సందర్భంగా కొల్లాపూర్ (మహబూబ్‌నగర్) ప్రజలు చైనా వ్యతిరేకదినం జరిపారు. పలు సంస్థల యాజమాన్యాన తీయబడిన ఉరేగింపు సమావేశ రూపం దాల్చింది. శ్రీరంగదాస్ యం-యల్-ఏ తదితర ప్రముఖులు రక్షణనిధికి చేసిన విజ్ఞప్తులవల్ల అప్పటికప్పుడే రు. 5820 నగదు వసూలయ్యాయి.

శ్రీమతి కళావతమ్మ అనుపోక విధవ శ్రీ తనతోయున్న ఒకే ఒక బంగారుగాజుల జతను నిధికి విరాళంగా సమర్పించింది. పలువురు బంగారు ఉంగరాలు నిచ్చారు. నెహ్రూ ఫొటోకు వేసిన హారాన్ని వేలం వేయగా సింహాయ్యశెట్టి (కొల్లాపూర్) రు. 74కు కొన్నాడు. వాగేశ్వర్ రావు అనుపోక విద్యార్థి అందజేసిన చేతిగడియారంపై బుచ్చారెడ్డి (శెట్కెం) రు. 205 వరకు పాట పాడారు.

చాందానం చేసిన రు 6988.28 లో రు. 4887.48 వసూలయ్యాయి. ఈ మొత్తం కలెక్టర్ కందజేయబడింది. 8 తులాల బంగారం, 21 తులాల వెండి విరాళంగా లభించింది.

మహబూబ్‌నగర్ ఆర్. టి. సి. బస్ డిపోలో రక్షణనిధి సేకరణ కృషి

మహబూబ్‌నగర్, నవం 27

మహబూబ్‌నగర్‌లోని రాష్ట్రీ రోడ్డు రవాణా డిపోలో పనిచేయు సిబ్బంది సమావేశం యీ వెల 25న డిపో ఆవరణలో జరిగింది. ఆర్.టి.సి. నూపర్వైజర్ల సంఘ అధ్యక్షులు సమావేశానికి అధ్యక్షత వహిస్తూ దేశంలోని అశాంతర పరిస్థితులు పర్యవసానాలు ఆయ్యే వరకు రోజూ రెండుగంటకు కష్టపడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రక్షణనిధి సేకరణకు ఒక డిపోకమిటీ యేర్పాటు చేయబడినది

రాకపోకలు

వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ. అలగానాయుడు రెడ్డి కాళహస్తి, తిరుపతి, గుంటూరులలో పర్యటించి యీ వెల 28వ తేదీ ఉదయం 6-45 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

రెవిన్యూశాఖామంత్రి శ్రీ మూకల [illegible] నవంబరు 2వ తేదీ [illegible] గంటలకు వరంగల్‌కు బయలుదేరి వెళ్ళి అదే రోజు రాత్రి 11 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

సెంట్రల్ బ్యాంకునుండి పదిలక్షల విరాళం

మరికొన్ని రక్షణ నిధి వసూళ్ళ వివరాలు

న్యూఢిల్లీ, నవం 27

జాతీయ రక్షణ నిధికి సెంట్రల్ బ్యాంకు నుండి పది లక్షల విరాళం అందింది. గెస్టుకీన్ విలియమ్స్ సంస్థ వారు 5 లక్షలు, జెస్సప్ కంపెనీవారు 2 లక్షలు విరాళమిచ్చారు.

ఒక గ్రామఫోను రికార్డు కంపెనీ తాము మార్కెట్‌లో విడుదలచేసిన జాతీయ గీతాల రికార్డులు అమ్మిన ప్రతి రికార్డుకు రూపాయి చొప్పున జాతీయ రక్షణ నిధికి యివ్వడానికి నిర్ణయించింది.

జీవితబీమా కార్పొరేషను పిల్లలు తమపాకెట్ డబ్బుతోనుండి లక్ష వరకు రక్షణ సర్టిఫికెట్లకై ముదుపు పెట్టారు. ప్రతి నెలా ఇలా 50 వేలు ముదుపు పెట్టేటు కు నిర్ణయించుకున్నారు.

ఉపాధ్యాయ సంక్షేమ వ్యవహారాల జాతీయ ఫౌండేషను వారు 20 లక్షల మేరకు రక్షణ బాండ్లు కొనదలిచారు. కేంద్ర విద్యామంత్రి అధ్యక్షతన నిన్న ఫౌండేషను సమావేశము జరిగినప్పుడు నిర్ణయం గైకొనబడింది వీటిపైనవచ్చే వడ్డీ రాష్ట్రాలద్వారా టీచర్ల సంక్షేమానికి వినియోగిస్తారు.

హెర్ ఆల్‌ఫ్రెడ్ క్రుప్ రాక

కలకత్తా, నవం 27

జర్మన్ క్రుప్ పరిశ్రమల వ్యవస్థ అధిపతి హెర్ ఆల్‌ఫ్రెడ్ క్రుప్ ఈ ఉదయం ఫ్రాంక్‌ఫర్టునుండి విమానంలో యిక్కడికి చేరాడు. ఆయన ఇండియాలో 9 దినాలుంటాడు. క్రుప్ పరిశ్రమల వారి సహాయంతో భారత దేశంలో నిర్వహింపబడుతున్న పరిశ్రమల విస్తరణావకాశాలన్ని గురించి ఆయన పరిశీలిస్తాడు.

ఇక పై జరిగే విస్తరణ కృషి ఏదైనా ఉంటే భారతదేశ రక్షణావసరాలను దృష్టిలో ఉంచుకుని జరుగుతుందని తెలుస్తున్నది.

హెర్ క్రుప్ భారత ప్రభుత్వంతో కూడా వాణిజ్య సంప్రదింపులు జరుపుతాడు.

రూర్కెలా ఉక్కు కర్మాగారం నిర్మాణంలో క్రుప్ పరిశ్రమ వ్యవస్థ ఎంతో తోడ్పడింది. పశ్చిమ జర్మనీ అధ్యక్షుడు లుబ్‌కే డిసెంబర్ 1న రూర్కెలా నిర్మాణ సందర్భంగా క్రుప్ అక్కడ ఉండగలడు.

శ్రీ చక్రవర్తితో ఘనా ప్రతినిధి చర్చలు

న్యూయార్క్, నవం 27

ఇండియా-చైనా పరిహద్దు యుద్ధ పరిస్థితుల్ని గురించి నిన్న ఐక్యరాజ్యసమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ వి. వి. ఎస్. చక్రవర్తితో ఘానా ప్రతినిధి అలెక్స్ క్యయిసన్ పాత్రికేయులకు సుదీర్ఘచర్చలు జరిపాడు.

ఘానాఅధ్యక్షుడు డా: న్క్రుమా ఆఫ్రికా సమసరించిన సమితిలోని ఆఫ్రేషియా రాష్ట్రాల ప్రతినిధుల బృందాన్ని ఢిల్లీ, పెకింగ్‌లకు పంపే విషయం యీ చర్చల్లో పరిశీలించబడినట్లు తెలుస్తున్నది. శ్రీ చక్రవర్తి ఏమీ నిర్దిష్ట సమాధానం యిచ్చినట్లు ఎవరూ చెప్పడంలేదు.

బుధవారంనాడు 55 ఆఫ్రేషియా దేశాల సమావేశాన్నికూడా ఘానా ప్రతినిధి సూచించాడుగాని ఏమీ నిర్ణయం జరిగినట్లు తెలియరాలేదు.

పని సమయం హెచ్చింపు

పరిగాటూల్స్ సిబ్బంది ఆమోదం

హైదరాబాద్, నవం 27

రోజుకు 9 గంటల చొప్పున 5 రోజులు పనిచేయాలన్న ప్రతిపాదనను ప్రాగాటూల్స్ ఉద్యోగులసంఘం ధృవీకరించింది. ఫ్యాక్టరీలో నిలెయ్యి మంది కార్మికులట్టు రోజుకు 9 గంటల పాటు 5 రోజులు పనిచేయాలనిమిగిలిన వారు రోజు 8 గంటలు పనిచేయాలని వెలకు 26 రోజులు బదులు 30 రోజులు ఫ్యాక్టరీలో పనిజరగాలన్న అభిప్రాయం ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశంలో వ్యక్తంచేసింది. ఒక శనివారం పనిచేయుటవల్ల వచ్చేజీతమును ప్రతి వెలా రక్షణనిధికి జమకట్టాలన్న సూచనను ప్రాగాటూల్స్ సిబ్బంది సంఘం ఆమోదిస్తూ యీ నిర్ణయాలు వచ్చేవెల 1వ తేదీనుంచి అమలుపరచుటకు నిశ్చయించింది.

పశ్చిమదేశాల సహాయంపట్ల పాక్ విమర్శల్లో తగ్గుదల

తూర్పు పాకిస్తాన్ దగ్గర చైనాసేన చొచ్చుకువచ్చినందువల్లేనని సెనెటర్ బరో

వాషింగ్టన్, నవంబర్ 27

భారత దేశానికి అమెరికా యిస్తున్న ఆయుధ సహాయాన్ని గూర్చి పాకిస్తాన్ విమర్శలు గత కొన్ని రోజుల నుండి తగ్గాయని సెనెటర్ రాల్ఫ్‌యార్ బరో (టెక్సాస్) తెలిపాడు.

తూర్పు పాకిస్తాన్‌లో రక్షణ లేవట్టి ప్రాంత సమీపాన అస్సాం ఉత్తరభాగములో చైనీయులు భారత దేశములోనికిచొచ్చుకువచ్చినందువలనే పాకిస్తాన్ విమర్శలు తగ్గాయని తాను భావిస్తున్నట్లు సెనెటర్ చెప్పాడు.

"భారతదేశానికన్నా చైనాపల్లే పాకిస్తాన్‌కు అధిక ప్రమాదముందని పాకిస్తాన్ ప్రజలకు వచ్చుతెప్పేందుకు అమెరికా హెచ్చు ద్రవ్యాన్ని ఖర్చు పెట్టాలి. అమెరికా యిచ్చు ఆయుధాలను భారతదేశం పాకిస్తువ్యతిరేకంగా వినియోగించదని వారికినచ్చుతెప్పాలి" అని సెనెటర్ అన్నాడు.

జర్మనీ, ఆసియా దేశాలలో పర్యటించి వచ్చిన యీయన విలేకరులతో మాట్లాడుతు అమెరికా సహాయం పట్ల పాకిస్తాన్‌లో తీవ్ర వ్యతిరేకత యుందన్నారు. వైస్ ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ పేర అయూబ్ ఖాన్ మంచి వ్రాత లేఖను యీయన తీసుకవచ్చాడు.

అమెరికాకిప్పుడు తెలిసివచ్చింది

భారత - చైనా సరిహద్దు వివాదములో పాక్ అనుసరిస్తున్న వైఖరిని "న్యూయార్క్ పోస్టు" అను పత్రిక సంపాదకీయంలో విమర్శించింది.

దక్షిణ ఆసియాలో, మధ్య ప్రాచ్యములో సైనిక కూటాల వేర్పాటు చేయుటంవల్ల ఫలితమేమని ప్రశ్నించిన శ్రీ: జాన్ ఫాస్టర్ డల్లెస్‌ను విమర్శించినవారికి యిప్పుడు అసలు విషయం బోధపడుతున్నదని. పాకిస్తాన్ సైనిక సహాయమందజేయాలన్న నిర్ణయం చాలా ముఖ్యమైందని న్యూయార్క్ పోస్టు వ్రాసింది.

"అమెరికా పాకిస్తాన్‌కు సైనిక సహాయమందజేసినపుడు అట్టి సహాయాన్ని కమ్యూనిస్టులకువ్యతిరేకంగా వినియోగించడేద్దేశం పాకిస్తాన్‌కులేదని భారత దేశంపై కత్తి దూయుటకే సహాయం పొందుతున్నదని భారత వాయకులు అప్పట్లో ఆరోపించారు. అట్టి ఆరోపణను నేడు పాకిస్తాన్ స్వయంగా అంగీకరించినట్లే. పశ్చిమదేశాలసహాయాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచకమ్యూనిజానికన్నా హిందూ ఇంపీరియలిజం నుండి తమ కధిక ప్రమాద మున్నదని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ అన్నాడు" అని పోస్టు పత్రిక వ్రాసింది.

కాశ్మీర్ సమస్య పాకిస్తాన్‌కు వుంది. అయినా విజ్ఞతతో ప్రవర్తించాలి. లేకపోతే ముప్పును చేతులారా తెచ్చుకున్నట్లు కాగలదని ఆ పత్రిక హెచ్చరించింది.

యాదగిరి దేవస్థానం నుండి 25 వేలు నగదు, 250 గ్రాముల బంగారం

నల్గొండ, నవం 27

నల్గొండ జిల్లాలో యింతవరకు రూ. 1.45 లక్షలు రక్షణ నిధికి వసూలయ్యాయని నల్గొండ కలెక్టర్ శ్రీ అల్లియార్ ఖాన్ యీ నెల 26వ జరిగిన జిల్లా పౌర రక్షణ కమిటీ సమావేశంలో తెలిపారు.

యాదగిరి నరసింహస్వామి దేవస్థానం కమిటీ రక్షణ కాండ్లకొరకు రూ. 25వేలు నగదు, బంగారు కాండ్ల కొరకు 250 గ్రాముల బంగారం పెట్టుబడి పెట్టుటకు నిశ్చయించిందన్నారాయన.

కమ్యూనిస్టు చైనాపై కోమింగ్‌టాంగ్ చైనా దాడి

హాంగ్‌కాంగ్, నవం 27

అగ్నేయ చైనా క్వాంగ్‌టుంగ్ తీరం పొడుగునవా యున్నట్టి కమ్యూనిస్టుచైనా రక్షణ చౌకీలపై కారీ ఆయుధాలతోకూడిన కొమింగ్‌టాంగ్ చైనా సేనలు దాడిజరిపాయని నిన్న యిచటి పత్రికలు చెల్లడించాయి.

కొమింటాంగ్ చైనా పత్రిక "హాంగ్ కాంగ్ టైమ్స్" యీవార్తను మొదట ప్రచురించింది. తర్వాత యితర పత్రికలు గూడ ప్రచురించాయి.

క్వాంగ్‌టుంగ్ తీరముపై నిస్వార్థ్యు పసిపమందలి ఒక దీవిపై కొమింటాంగ్ సేనలు దిగాయని అచటినుండి అట్లు అట్లుగా వెళ్ళి రక్షణ స్థావరాలపైదాడులు చేస్తున్నాయని పత్రికలు చెల్లడించాయి.

భిక్షుకుని ఔదార్యం

బెల్గాం, నవ

మున్సిపల్ దుకాణాల్లో బియ్యం కొరత

నగర కార్పొరేషన్ వివరణ

హైదరాబాద్, నవం 27

ఇంటనగరాల పౌరులకు సరసమైన ధరలకు విక్రయించే బియ్యం నగరములోని మున్సిపల్ శాఖ దుకాణాలకు గత 15 రోజులుగా అందటములేదని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రకటన చేసింది. సివిల్ సప్లయిస్ శాఖ డైరెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించిన బియ్యమును నగరంలోను తదితర స్థలాలలోను నిర్మించబడ్డ గోదాములలో నిల్వ వుంచటము జరిగిందని నగరములోని గోదాములలో వుంచిన బియ్యం నిల్వలు ఖర్చు అయినవని తుమ్మాడ్. వరంగల్ లో నిర్మించబడ్డ గోదాముల నుంచి ఇక్కడికి బియ్యం దిగుమతి లేనందోవలసి వున్నదని రైల్వే వాగన్ల సరఫరా కొరతవల్ల హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలోని దుకాణాలకు బియ్యము అందలేదని ప్రకటనలో వివరించబడినది. సాధ్యమయినంత త్వరలో దుకాణాలకు బియ్యము అందే మార్గములు ఉన్నట్లు తెలుపబడినది.

—...

హెడ్ మాస్టర్ల అకౌంట్ పరీక్ష

హైదరాబాద్, నవం 27

సెకండరీ, ట్రైనింగు పాఠశాలల హెడ్ మాస్టర్ల అకౌంటు పరీక్ష 1962 జనవరిలో జరుగుతుంది. దరఖాస్తులు ప్రభుత్వ పరీక్షల కమిషనర్, ఆంధ్రప్రదేశ్ హైదరాబాదుకు 1962 డిసెంబర్ 15 వ తేదీలోగా చేరాలి. ఒక రూపాయి ఫీజుతో అయితే డిసెంబరు 22వ తేదీలోగా చేరాలి. ఈ నిర్ణీత తేదీల తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరగదు.

—

నిజామాబాద్ జిల్లా ప్రెస్ అక్రెడిటేషన్ కమిటీ

హైదరాబాదు, నవం 27

నిజామాబాదు, జిల్లా ప్రెస్ అక్రెడిటేషన్ కమిటి జిల్లా కలెక్టర్ అధ్యక్షత ఏర్పాటు చేయబడింది. శ్రీయుతులు గుంటాలార్య సంగమేశ్వర్, భాజా మోహనద్దిన్, అబిద్ అబ్బారీ, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా పౌర సంబంధాధికారి (కార్యదర్శి) సభ్యులుగా నున్నారు.

—

నేతాజీ, దర్మాదాయ శాఖా మంత్రిణి శ్రీమతి టి. యస్. సదాలక్ష్మి సదాలక్ష్మి నవంబరు 30వ తేదీన రామారెడ్డి బయలుదేరి వెళ్ళి ఎల్లారెడ్డిలో జరిగే వర్షపాటించి డిసెంబర్ 2వ తేదీ ఉదయము 11గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

తప్పిపోయినాడు

నా తండ్రిగారు శ్రీ వంగా మల్లారెడ్డి వయస్సు: 72 సంవత్సరములు వీరు పేటఖిషీరాబాద్ బాబూజా మేన్షన్ నుండి 12-11-62 న వెళ్ళిపోయినారు. ఇంతవరకు వీరి జాడ తెలియలేదు. వారున్న ఎవరికయినా కనుపించినయెడల దిగువ అడ్రసుకు తీసుకొని అప్పగించిన బహుమతి యివ్వగలము. గుర్తులు: తెలుపుకు బంగారు కాడపోగులు, నుదుటిమీద గోధుమరంగు కలిగిన ఎఱ్ఱ అచుమలు దువ్వుట వేళులో ఎదురుకఱ్ఱ దృష్టి తక్కువగా వుండును.

ఇట్లు

వంగా సీతారామారెడ్డి

పేటఖిషీరాబాద్.

బాబూజా మేన్షన్.

నర్సింగు ప్రథమ చికిత్సల తరగతులు

హైదరాబాద్, నవం 27

సైన్సు నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సెంట్రల్ బ్రాంచి అత్యవసర పరిస్థితి నర్సుల సంఘము ఆంధ్రప్రదేశ్ శాఖ హోమ్ నర్సింగ్, ప్రథమ చికిత్సల తరగతులను హైదరాబాద్ నగరములోను, జిల్లా కేంద్రాలలో కోర్సులో తగిన మంది చేరితే. వివిధ కేంద్రాలలో నిర్వహిస్తుంది. హోమ్ నర్సింగ్ లో మొదటి కోర్సు హైదరాబాద్ బజార్ ఘాట్ లో నిర్వహిస్తారు. ఆరోగ్య పాఠశాల నెరుగుగా వున్న సైన్సు నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆంధ్రప్రదేశ్ శాఖ) కార్యాలయములో డిసెంబరు 3 వ తేదీ నుంచి ఆరంభమవుతాయి. తరగతులు అనుభవము పొందిన నర్సింగ్ ట్యూటర్లచే వారానికి రెండు పార్టు సాయంత్రము 5 నుంచి 7 గంటల మధ్య నిర్వహించబడతాయి. ఈ కోర్సు బాలురు బాలికలు పాటు వుంటుంది.

స్థానిక అస్పత్రులలో అనుభవము పొందగోరే వారికి ఆతర్వాత ప్రయోగాత్మక తరగతులు నిర్వహించండు తాయి. ఉత్తీర్ణులైనవారికి భారతీయ రెడ్ క్రాస్ సంస్థకు చెందిన హోమ్ నర్సింగ్ సర్టిఫికెటును ఇస్తారు. అభ్యర్థులు ఇంగ్లీషు, తెలుగు లేక ఉర్దూ వ్రాయగలగాలి. చదువగలగాలి వేస్తే వుండాలి.

వలంటీర్ల కార్యదర్శి, నర్సెస్ నేషనల్ ఎసోసియేషన్ కమిటి, ట్రైనింగు నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఆంధ్రప్రదేశ్ శాఖ) హైదరాబాదుకు దరఖాస్తు చేయాలి.

తేయాకు తోటల కార్మికుల వేతనాలు

న్యూఢిల్లీ, నవంబర్ 27

కాఫీ తోటల పరిశ్రమ కార్మికులకు కాంట్రాక్టుగా వేతనాన్ని హెచ్చించుటకై కేంద్ర వేతన బోర్డు విధానములను భారత ప్రభుత్వం ఆమోదించింది.

ఈ విధానములకు ప్రభుత్వ ఆమోదం తెలిపి తీర్మానం నేడు లోక సభకు అందించబడింది.

—

డాక్టర్ లూబ్కే రాజ్ ఘాట్ సందర్శన

న్యూఢిల్లీ, నవంబర్ 27

పశ్చిమ జర్మనీ అధ్యక్షులు డాక్టర్ హెన్రిక్ లూబ్కే నేడు ఉదయం రాజ్ ఘాట్ ను భారత వ్యవసాయ పరిశోధనా సంస్థను దర్శించారు.

రాజ్ ఘాట్ లో మహాత్మాగాంధీ సమాధిపై లూబ్కే పుష్పగుచ్ఛాన్ని ఉంచి శ్రద్ధాంజలి సమర్పించారు. ఒక మొక్కనుగూడా నాటారు. లూబ్కే వెంట ఆతని పత్నియు, విదేశాంగ కార్యదర్శి రాజ్ ఘాట్ ను సందర్శించారు.

—

సినిమా నిబంధనల ప్రతులు అమ్మకానికి సిద్ధం

హైదరాబాదు, నవం 27

1962వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ సినిమాల (రెగ్యులేషన్) నిబంధనలు 28-7-1962 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా అమలులోకి వచ్చాయి. ఆ నిబంధనలను ప్రభుత్వం పుస్తక రూపంలో ప్రచురించింది. ప్రతి ఒక్కంటికి 0-50 న. పై. లకు ప్రభుత్వం ముద్రణ, ప్రచురణ సంస్థ డైరెక్టర్, విద్యుత్ ఉమాశ్రీ పాలెస్ బేగంపేట, సికింద్రాబాదు (8) కు రెట్టించి సదరు ప్రతులను పొందవచ్చు.

దేశరక్షణకు తెలుగు ప్రజల అకుంఠిత త్యాగ దీక్ష

రాష్ట్రం నలుమూలలనుంచి రక్షణ నిధికి విరాళాలు

హైదరాబాద్, నవం 27

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలందు రక్షణనిధికి సేకరించబడ్డవివిధ విరాళాలను తుదిగువ యిస్తున్నాము.

లాల్ దర్వాజాపద్ద నగర మేయర్ చే నిధి సేకరణ

హైదరాబాద్ లాల్ దర్వాజా ప్రాంతంలో నిన్న జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి, పండిత నరేంద్రజీ నగర డిప్యూటీ మేయర్ శ్రీ జయాచారి ప్రభృతులు రక్షణ నిధికి విరాళాలు యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేసిన అనంతరం సభకు హాజరైన నగర మేయర్ రాజి కుముదినీదేవి స్థానిక పౌరులు రు. 1494 ల నగదు 3 గ్రాముల బంగారము నిధికి విరాళంగా సమర్పించారు.

మహబూబియా గర్లస్ హయ్యర్ సెకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయినులు వయస్కులగా తమ ఒకరోజు జీతము రూ. 857-78 న. పైలు రక్షణనిధికి విరాళమిచ్చారు. స్కూలు విద్యార్థిని సంఘం తరపున రు. 500లు నిధికి జమకట్టబడ్డాయి. ఈ మొత్తంవారి వార్షిక క్రీడోత్సవాల నిమిత్తం ప్రత్యేకించబడినవి. రక్షణ నిధి విరాళాలు సేకరించుటకై స్కూలు అధ్వర్యాన చౌ చౌ ప్రదర్శన నిర్వహించుటకు సంస్థ విద్యార్థిని సంఘం నిశ్చయించింది.

నగర అయస్సు క్లబ్ చే నిధి సేకరణ

హైదరాబాద్ అయస్సు క్లబ్ అధ్వర్యాన యీ నెల 25 వ తేదీ గాంధి రవీంద్ర భారతిలో రక్షణనిధి సేకరణకు ఒక మహాయాయ్ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమం ద్వారా వచ్చినరు. 8 వేలు మొత్తము రక్షణ నిధికి సమర్పించబడినది. ఈ సందర్భంలో జరిగిన సభకు ముకరంజా రాకుమారుడు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ పాత మలక్ పేటలో నిధి సేకరణ

రాణి కుముదినీదేవి అధ్యక్షతన యీ నెల 25 వ మలక్ పేట పంచశీల గ్రంథాలయంలో జరిగిన పాత మలక్ పేట పౌర రక్షణ సమితి సమావేశంలో స్థానిక పౌరులు రక్షణ నిధికి విరాళంగా యిచ్చిన రు. 891 లు మొత్తం నగర మేయర్ కు అందచేయబడినది ఈ సమావేశంలో శ్రీయుతులు బి. యం. రావు, సర్పింగ్ ప్రసాద్ వైశ్యాల్ ఎం. ఎల్. ఏ; బి. రామదేవు, డిప్యూటీ మేయర్ జయాచారి, జి. మల్లారెడ్డి, మేజర్ జబ్బార్ ఖాన్ ప్రసంగించారు. సమితి కార్యదర్శి శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం నివేదికను సమర్పించారు:

సైఫాబాద్ కళాశాల

గత ఆదివారము జరిగిన మహిళా కళాశాల మేళా సందర్శనముగా సైఫాబాదు కళాశాల విద్యార్థులు బూట్ పాలిష్ ద్వారా పూలసమ్మి రు. 78 రక్షణ నిధికి సేకరించారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఉదారత

ఉద్యోగులు ఒక మాసం వేతనాన్ని రక్షణనిధికి విరాళముగా ఇచ్చుటకు వీలుగా ఒకనెల జీతాన్ని అడ్వాన్సుగా ఇచ్చి 20 వాయిదాలలో తిరిగిరాబట్టుకొనుటకు పంజాబ్ నేషనల్ బ్యాంకు అంగీకరించిందని ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ సుందరరావు తెలిపారు. హైదరాబాద్ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగులు అత్యయిక పరిస్థితి అంతమగువరకు ప్రతినెల ఒక రోజు జీతాన్ని విరాళంగా అందజేస్తారట. ఆంధ్రప్రదేశ్ లోని బ్యాంక్ ఉద్యోగులందరు విరాళాలందజేశారని గూడ ఆయన తెలిపాడు.

మేడ్చెల్ పంచాయతీసమితిలోని ఎడ్గార్ పల్లి గ్రామస్థులు రూ. 5వందలు, తిమ్మాయిపల్లి, ధర్మారం గ్రామాల నుండి రూ. 107లు, నర్సంపల్లి నుంచి రూ-78-75 న. పై. లు జనాల్ పేట గ్రామస్థులు రూ- 514లు పొన్నాల్ నుంచి రూ- 7ర్8-78 న. పై. లు మమీర్ పేట ఉప్పరపల్లి బాలా గూడా గ్రామాలనుంచి రూ. 5 వందలువగదు 126 గ్రాముల బంగారము 3 రేడియోసెట్లు రక్షణనిధికి విరాళంగా అందజేయబడ్డాయి. మమీర్ పేటకు చెందిన శ్రీయుతులు బి. సీతారామరెడ్డి, కిష్టారెడ్డి ఒక తులం బంగారము, వంద రూపాయలు నగదునిధికి విరాళముగా యిచ్చారు.

యద్దార్ పల్లికి చెందిన శ్రీ ఆగమరెడ్డి ఒక బంగారు గొలుసును రక్షణ నిధికి వసూలు చేసి తన్నపల్లి పోలీసు రంగంలో ఇటీవల జరిగిన బహిరంగ సభలో రక్షణనిధికి రూ 15లు చొప్పున గ్రామములకు మాజీ పోలీసు రంగ చెందిన శ్రీ సత్యకరావు 30 గ్రాముల బంగారాన్ని రక్షణ నిధికి విరాళముగా యిచ్చారు. శ్రీ జి. మల్లారెడ్డి సుమారు 11 గ్రాములు తూగుబంగారు వుంగరాన్ని శ్రీ జి. కాశారెడ్డి 6 గ్రాములు తూగుబంగారు వుంగరాన్ని శ్రీ ఆర్. వెంకటరామారెడ్డి 8 గ్రాములు తూగు బంగారాన్ని రక్షణ నిధికి విరాళముగా సమర్పించారు.

ఇబ్రాహింపట్నం సమితిలో సిద్దుపల్లిలో యీ నెల 25వ జరిగిన సభలో ఇబ్రాహింపట్నం తహసిల్దార్ శ్రీ అబ్బాస్ అలీ, స్థానిక సమితి అధ్యక్షులు శ్రీ అనంతరెడ్డి ప్రభృతులు రక్షణనిధికి విరివిగా విరాళాలు యివ్వవలసిందని విజ్ఞప్తి చేసిన మీదట సభలో నిధికి రూ. 4 వందల విరాళం వసూలయింది. రూ. 1 వందలు విరాళాలు ప్రకటించబడ్డాయి. స్థానిక వారివనులు మనిషికి రూపాయి చొప్పున రక్షణనిధికి విరాళం యివ్వటానికి నిశ్చయించి ఆ విధంగా హరిజనులు రూ. 150 రూపాయలు నిధికి సమర్పించుటకయి కృషి చేస్తున్నారు. ఇబుపల్లిలోని ఒక అంధుడు తానుఆర్జించిన రూ- 15లను రక్షణనిధికి సమర్పించాడు గ్రామ సర్పంచ్ శ్రీ యం. జనార్దనరావు రూ. 1వందలు రక్షణనిధికి విరాళముగా యిచ్చారు. శ్రీమతి ప్రమీలా జనార్దనరావు ఒక బంగారు వుంగరాన్ని నిధికి సమర్పించారు. ఒక గ్రామోద్యోగి రూ 15లు రక్షణనిధికి జమకట్టారు.

ఈనెల 25వ పుల్మామిడి గ్రామంలో జరిగినసభలో రక్షణనిధికి-20లు విరాళం వసూలు అయింది. మహేశ్వరంలో జరిగిన సభలో రక్షణనిధికి రూ- 6 వందలు విరాళం వసూలైనది. పుల్మామిడి గ్రామంలో శ్రీ జనార్దనరావు మహేశ్వరం గ్రామములో శ్రీ గౌసుద్దిన్ ప్రభృతులు రక్షణనిధి సేకరణకు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. గౌసుద్దిన్ గ్రామంలో రక్షణనిధికి రూ. 5 వేలు విరాళం సేకరిస్తానని సభలో తెలిపారు. యేటి కొప్పాల్ లో అపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే టన్ను పంచదారకు రూపాయి వంతున రక్షణ నిధికి విరాళం యివ్వటానికి సుగర్ ఫ్యాక్టరీ పాలకవర్గం నిశ్చయించింది.

ఖమ్మం జిల్లాలో

పాలేరు పంచాయతీ సమితిలోని తెరువు మాధవరం గ్రామంలో యిటీవల జరిగిన సభలో ఖమ్మం ఆర్. డి. ఓ. శ్రీ ఎ. రాజారెడ్డి ప్రసంగించిన తర్వాత శ్రీయుతులు కొరువుల వెంకటేశ్వరరావు, కొండపల్లి రుక్కారావు తమ బంగారు వుంగరాలను రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు. సభలోని 8 మంది తమ రక్తం విరాళంగా యిస్తామని వాగ్దానం చేశారు. మహీధర గ్రామంలో జరిగిన సభలో ఒక పేద విద్యార్థి నిధికి విరాళంగా సమర్పించిన పొంచెపెట్టెను శ్రీ యస్. సిద్దారెడ్డి ఎం. ఎల్. సి. ఖమ్మం వేలం వేయగా అది 80 రూపాయలకు అమ్ముడుపోయింది. ఈ మొత్తం నిధికి జమకట్టబడినది. దీని దృష్ట్యా సభలో రక్షణ నిధికి 1116లు విరాళం వసూలు అయినది

బోధ్ లో 700 రక్షణ నిధి

ఆదిలాబాద్ జిల్లా బోధ్ లో రు. 700 నగదు, 2 తులాల బంగారు అర్థ మణుగు ధాన్యము రక్షణ నిధికి విరాళముగా లభించాయి.

ఆమనగల్ సమితి అధీన స్కూళ్ళ విరాళాలు

ఆమనగల్లు పంచాయతీ సమితికి చెందిన పాఠశాలల ఉపాధ్యాయులు యీనెల 10వ రూ. 1200 లు మొత్తం రక్షణనిధికి జమకట్టారు. సమితిలోని 6 ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విద్యార్థులు సంయుక్తముగా రూ. 441-4 న. పైలు రక్షణ నిధికి విరాళముగా యిచ్చారు.

సూర్యాపేట విద్యార్థులు

సూర్యాపేట బాలుర ఉన్నత పాఠశాల రక్షణ నిధికి రు. 8185 వగదు, 16-5 గ్రాముల బంగారు ఉంగరాలను విరాళంగా అందజేసింది. ఈ మొత్తంలో విద్యార్థులు యిచ్చినవి రు. 1440 ఉపాధ్యాయులు యిచ్చినవి రు. 264 ఉన్నాయి. జాతీయవాయకుల ఫోటోలను, దండలను విద్యార్థులు వేలం వేయగా రు. 1441 లభించాయి. విద్యార్థులు విరాళాలచ్చుటే గాక తమ సేవలను దేశానికంకితం చేయుటకు సుముఖతను ప్రకటించారు.

—...

సుర్యాపేట పట్టణ కళాశాల విద్యార్థి శ్రీ అలపాటి వెంకటాచారి తన తండ్రి వేడుగుంటూరు నుండి బయలుదేరి వెళ్ళి తెనాలి కూడా వెళ్ళి డిసెంబర్ 1వ తేదీ రాత్రి 7 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

జాగృతి "వజ్రపాణి"

కదిలింది, కదిలింది
కదిలింది, కదిలింది
కదిలింది, కదిలింది
కదిలింది, కదిలింది!

ఆ సేతు శీతనగ
పరివ్యాప్త జనగణము
కదిలింది, కదిలింది
కదిలింది, కదిలింది!

కల్లోల మానసగ
పెల్లుబుకు చంద్రముగ
అనిఘాత మూర్తముగ
సనిగొన్న సింగముగ కః

దిక్కరభ, దిక్కరభ
దివ్యనాదము తోడ
దికలు మార్మోగగ
ఉరుకు నెత్తురు పొంగ కః

వినువీధి చాకగా
పెనుగొండగా లేచి
కదిలింది యిదె జనత
కదిలింది యిదెయువత కః

గుండె వొడిసెడు రక్త
గండదీపములెత్తి
దుండగీడుల దునుమ
దండెత్తి నా జాతి కః

స్వాతంత్ర్యమ జ్ఞాన
సమిధలై పోవంగ
చావో-బ్రతుకో నేడు
సమరాన తేలంగ కః

ఏ పొద్దు ఈ భూమి
సరిహద్దు హిమనగము
బరిదాటి రాజూతు
రెవరింక అస్సాము కః

సామాజ్య విస్తరణ
స్వాతంత్ర్య అపహరణ
ఛెంగీజు రోజులవి
చెల్లినవి, చెల్లినవి కః

కమ తెరచి, మతి నిలిపి
మేల్కొన్న మానవుల
సరికొత్త కథ యిదిగో
నాయకా-చదువుకో! కః

ఆ సేతు శీతనగ
పరివ్యాప్త జనగణము
కదిలింది, కదిలింది
కదిలింది, కదిలింది
కదిలింది, కదిలింది
కదిలింది, కదిలింది!

యు.పి. బిహార్ ప్రజలకు సైనిక శిక్షణపట్ల నేపాల్ ధోరణి

హోంమంత్రి శ్రీ విశ్వబంధు ధాపా ప్రకటన

ఖాట్మాండు, నవం 27

నేపాల్ - భారత దేశాల సరిహద్దు రాష్ట్రాలగు ఉత్తరప్రదేశ్, బిహార్ ల ప్రజలకు సైనికశిక్షణ నివ్వడానికి భారతప్రభుత్వం నిర్ణయించు నున్నందుకు నేపాల్ ఆందోళన చెందుతున్నదని నేపాల్ హోంమంత్రి శ్రీ విశ్వబంధు ధాపా గత వారాంతములో పార్లమెంటులో ఒకటోటు జారించిన ప్రకటనలో తెలిపారు. ఇటీవల నేపాల్ ప్రజలలో భయ సందేహాలు ఏర్పడుతాయనీ ఇరు నేపాల్-ఇండియా స్నేహ కృషికి దోహదంకాకూడదని శ్రీ విశ్వబంధు అన్నాడని తెలుస్తున్నది.

నేపాల్ పొరుగు రాజ్యం మరో పొరుగురాజ్యంపై నేపాల్ సరిహద్దుల వెంబడి దండయాత్ర జరిపేట్లయితే నేపాల్ అనుమతించలేదన్న నేపాల్ విధానంపట్ల నేపాల్ మిత్ర రాజ్యాలకు నమ్మకము ఉండాలని ఆయన అన్నాడు.

అయితే శ్రీ విశ్వబంధు ధాపా టిబెటులో చైనా పాలన సమీకరణను గురించి ఏమాత్రం తన ప్రసంగంలో ప్రస్తావించనే లేదు.

(చైనా దండయాత్ర పారంభమైన నిమ్మట భారత ప్రభుత్వం యానాన్ దేశంలోను ప్రజలకు సైనికశిక్షణ ఇవ్వాలని తీర్మానించుకుంది యీ నిర్ణయం ఒక్క యు పి, బిహార్ రాష్ట్రాలకు మాత్రమే సంబంధించినదికాదు).

—

నల్గొండ జిల్లాలో రక్షణ చర్యలకు సబ్ కమిటీలేర్పాటు

నల్గొండ, నవంబర్ 27

నల్గొండ జిల్లా పౌర రక్షణ కమిటి కలెక్టర్ అధ్యక్షతన గత ఆదివారం సమావేశమై పాలుగు సబ్ కమిటీలను యేర్పాటు చేసింది.

ప్రధాన సబ్ కమిటి:- అధ్యక్షుడు: శ్రీ కె. రామకృష్ణారెడ్డి, కన్వీనర్: జిల్లా పౌర సంబంధాధికారి శ్రీ పి. వి. నరసింహారెడ్డి.

రక్షణనిధి సబ్ కమిటి: అధ్యక్షుడు: పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డి, కన్వీనర్: స్టేట్ బ్యాంకు ఏజెంటు.

ధరలు ఉత్పత్తి సబ్ కమిటి అధ్యక్షుడు శ్రీ కె. ఏ. వెంకటరామారావు, కన్వీనర్: జిల్లా వ్యవసాయాధికారి శ్రీ జనార్దనరావు

సంక్షేమ సబ్ కమిటి: అధ్యక్షురాలు: శ్రీమతి యోజనాగాంధి, కన్వీనర్ తోపగిడి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పి. వి. శామన్ రావు.

—

దక్షిణ ప్రాంతీయ రాష్ట్ర మంత్రుల సమావేశంలో పాల్గొనుటకై రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి యీనెల 30 వ విమానములో హైదరాబాదుకు వెళ్ళి తిరిగి 1వ తేదీ తిరిగి వస్తారు.

డిటెన్షన్ ఉత్తర్వుల పరిశీలన

చీఫ్ సెక్రటరీ లేదా రెవిన్యూ బోర్డుసభ్యుని నియామకం

న్యూఢిల్లీ, నవం 27

భారత రక్షణచట్టం కింద జారీచేయబడే డిటెన్షన్ ఉత్తర్వులను జిల్లా మేజిస్ట్రేటుకన్న ఉన్నతాధికారి ఒకరు పరిశీలించాలని లేదా ఆని పరిశీలిస్తారని నేడు లోక్ సభలో మంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ లోకసభకు తెలిపారు

జిల్లా మేజిస్ట్రేటుకు తక్కువస్థాయి అధికారి ఎవ్వరూ డిటెన్షన్ ఉత్తర్వులను జారీ చేయరని కూడా ఆయన తెలిపారు.

భారతరక్షణ బిల్లుపై జరిపిన సందర్భంగా సభ్యుల అనుమానాలు నివృత్తి కావిస్తూ శ్రీ దాతార్ పైవిషయాలు తెలియజేశారు. మొత్తంబిల్లు 48 క్లాజులలో నేడు 15 క్లాజులు ఆమోదింపబడినాయి.

డిటెన్షన్ ఉత్తర్వులు పరిశీలించేధికారిగా చీఫ్ సెక్రటరీగాని, రెవిన్యూ బోర్డు సభ్యుడుగాని ఉంటారని హైకోర్టుజడ్జిని లేదా మరే జుడిషియల్ అధికారిని అందుకు నియమించరని శ్రీ దాతార్ అన్నారు.

డిటెన్యూలకు కామెందుకు నిర్బంధింపబడుతున్నారో తెలియజేయాలన్న సూచనను ఆయన తిరస్కరించారు

ప్రతిబంధక సభ్యులు సవరణలు తెచ్చడానికి అడుగడుగునా ప్రయత్నించారు కాని సాగలేదు.

—...

నగరంలో రైఫిల్ శిక్షణ కేంద్రం

షికార్ క్లబ్బు ఆధ్వర్యమున వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభమయ్యే సూచన

హైదరాబాద్, నవంబర్ 27

ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్బు యాజమాన్యాన వచ్చే నెల మొదటి వారంలో నగరంలో రైఫిల్ శిక్షణ కేంద్రం యేర్పాటు చేయబడుచున్నది. డా॥ బి. రామకిషన్ రావు అధ్యక్షతన యీ పాఠశాలకై ఒక కమిటి నేర్పాటు చేయాలని గూడ క్లబ్బు యాజమాన్యం నిర్ణయించింది. వివిధ రంగాలకు చెందిన 30 మంది శిక్షణ పొందుతామని ముందుకు వచ్చారట. సైనిక సీనియర్ ఉద్యోగులు తర్ఫీదునిస్తారు. ఈ కేంద్రాన్ని ప్రారంభించాలని క్లబ్బు యాజమాన్యం గవర్నర్ ను కోరింది.

—

తెలంగాణ రాజకీయ బాధితుల సంఘం రిజిస్ట్రేషన్

హైదరాబాద్, నవం 27

తెలంగాణ రాజకీయ బాధితుల సంఘం రిజిస్టరు చేయబడింది. ఈ సంఘానికి శ్రీ గాదె కృష్ణారావు చైర్మన్, కార్యదర్శి అధ్యక్షుడుగను శ్రీ షఖీ బిన్ అహమద్ ఉపాధ్యక్షుడుగను, శ్రీ యస్. చంద్రశేఖర్ కార్యదర్శిగను ఉన్నారు.

కైరోలో శ్రీ ఆర్. కె. నెహ్రూ సంప్రదింపులు

కైరో, నవం 27

ఇండియా-చైనా సరిహద్దు వివాదములో భారత ప్రభుత్వ విధానాన్ని వివరించేందుకు ఐక్యఅరబ్ రిపబ్లికు అధికారుల భారతప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ ఉన్నతస్థాయి సంప్రదింపుల ప్రారంభించారు.

డిసెంబర్ తొలి వారములో ఆరు ఆఫ్రికా, ఆసియా రాజ్యాలు ఈ సరిహద్దు వివాదాన్ని పరిశీలించడానికి సమావేశమవుతున్నాయి. శ్రీ ఆర్. కె. నెహ్రూ యు. ఎ. ఆర్. విదేశాంగ మంత్రి మహ్మద్ ఫౌజీ యు ఎ.ఆర్. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చైర్మెన్ అలీసబ్రీ కలిశారు. ఈ సరిహద్దు వివాదములో మధ్యవర్తిత్వాన్ని నెరపవలసిందిగా సిలోన్ ప్రధాని శ్రీమతి బండారునాయకే ఆహ్వానించిన అరుదేశాలలో ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రధాన మయినది. ఇదికాక ఇర్మా ఇండోనీషియా, కంబోడియా, ఘనాలు గూడా ఆహ్వానింపబడినవి.

రేపు శ్రీ ఆర్. కె. నెహ్రూ న్యాయ మంత్రి ఎ. కె. సేన్ వెంట ప్రసిడెంటు నాసర్ ను కలుసుకుంటారు. ప్రసిడెంటు నాసర్ కు ఉపన్యాసములో భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలిపిన మీదట ఘనాకు వెళ్ళుతారు. అక్కడ ఘనా అధ్యక్షుడు న్క్రుమాను కలుసుకుంటారు.

—...

(మొదటి పేజీ తరువాయి)

1959 నవంబరు 7వ తేదీన తామున్న స్థానాలకు వెనక్కు వెళ్లడమూ అంటే 6,000 చదరపుమైళ్ల భూభాగాన్ని వదులుకోవడమే అని ఇటీవల ఒక ప్రకటనలో చైనా ప్రభుత్వమే అంగీకరించింది.

భారతభూభాగంలోకి చొచ్చుకు వచ్చే చైనీయుల విధానం 1962 సెప్టెంబరు 8 వ తేదీన తూర్పురంగంలోకి విస్తృతంచేయబడింది. 1959 ఆగస్టులోనూ, 1962ఏప్రిల్ నెలలోనూ లాంగ్జూ ప్రాంతంలోకి చైనీయులు ప్రవేశించడం తప్పితే, అక్కడ మరే తరహా సంఘర్షణ జరగలేదు. ఇప్పుడు తొలిసారిగా, చైనావాళ్ళంది కాశ్మీర్ పర్వత శ్రేణిని దక్షిణానికి, తూర్పురంగంలో వాయువ్యతూలాలోనికి ప్రవేశించారు.

ఆక్టోబరు, 1962 అక్టోబరు 20 వ తేదీన చైనావాళ్ళు పశ్చిమ తూర్పు రంగాలలో బలవత్తరమైన దాడిని ప్రారంభించారు. భారత భూభాగం పై భారీఎత్తున దండయాత్ర జరవడానికి ఉపక్రమించారు. పశ్చిమరంగంలోని భారతరక్షణ స్థావరాలన్నిటిని వశపరచుకున్నారు, తూర్పురంగంలో భారత భూభాగంలో విశాల ప్రాంతాన్ని స్వాధీనపరచుకున్నారు. భారతభూభాగాన్ని తక్షణవిరుద్ధంగా స్వాధీనపరచుకుంటూ చైనా ప్రభుత్వ విధానం ఫలితమే ఎగ్గూ, ఎగ్గూ, తేకుండా భారీఎత్తున యిప్పుడు జరిగిన యీ దురాక్రమణ.

నవంబరు 21వ చైనా చేసిన ప్రకటనలో యుద్ధవిరమణ "చైనాసరిహద్దు దళాలు" ఉపసంహరణ ప్రస్తావన వున్నది. ఈ "సరిహద్దుదళము" 1959 లో కంటె చాలా ముందు వెళ్లాడు. పింకియాంగ్ – టిబెట్ సరిహద్దుమార్గం ఉత్తరభాగపు భాగములో వుండేవారు. ఆ మార్గంలో ఇప్పుడు రోడ్డు వేశారు. అంటే చైనా చెప్పే ప్రకారము ఇండియా-చైనా సరిహద్దు, తమ దళాలతో పాటుముందుకుజరుగుతుపరన్న మాట

పైపెచ్చు భారత ప్రభుత్వము చైనావారు ఎంతగా రెచ్చగొట్టినా శాంతియుతమార్గాలద్వారా పరిష్కారము చేయుటకు పయత్నిస్తున్నారు. ఉద్రిక్త పరిస్థితిని తొలగించడానికి దానిని తోడ్పడజేయనందుగా చైనా ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. చైనావారి దుర్మార్గమువల్ల ఈ ప్రయత్నం ఫలించలేదు.

చైనా ప్రభుత్వ నిరంతర దురాక్రమణ తర్వాతనే ఇటీవల భారీఎత్తు దాడి జరిగింది. శాంతియుత పరిష్కారము కోసము యిచ్చిన ఎదురు చూచిన ప్రభుత్వము రక్షణ చర్యలకు తప్పనిసరిగా చైనా వచ్చి దురాక్రమణను మిత్రదేశాల ఆయుధ సంపత్తి సహాయముతో తన సరిహద్దులను రక్షించుకోవలసి వచ్చింది.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

రు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

మహావద్ద దొరకుగ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 179 పేజీలు) — రూ. 8 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) — రూ. 8 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమేసి హంగర్సు - నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 811 ప